జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :148 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 12 బుధవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు



2వ


- విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి
- మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు
- అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం
- మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం
- ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

- సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి: సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు

మిగతా 2లో





2వ

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



2వ

## తమిళనాడు కేరళల్లో పవన్ పర్యటన

- ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం
- పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

## మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం



హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం విచారణ చేపడతామన్న ధర్మసనం....
కేసు ఎప్రిల్ 4కు వాయిదా

**న్యూఢిల్లీ:** పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.




## రామరాజ్యం పేరా అరాచకాలు
# ఊరుకోం

ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

అమరావతి: దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

# 'పెద్దిరెడ్డి' కేంద్రంగా రాజకీయాలు..!?

:(ఉదయంన్యూస్ )



మాజీ మంత్రి, వైకాపా ఎమ్మెల్యే 'పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి' కేంద్రంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఆయన అటవీభూములను ఆక్రమించారని, రెవిన్యూ దస్త్రాలను దగ్ధం చేశారని, గనుల్లో అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని ప్రముఖ దినపత్రిక 'ఈనాడు' పుం:ఖాను పుం:ఖాలుగా వార్తలు రాస్తోంది. మరోవైపు ఆయన అధికారంలో ఉన్నప్పుడు తమపై దాడులు చేశారని, ఆయన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని 'పుంగనూరు'కు చెందిన 'టిడిపి' కార్యకర్తలు 'తెలుగుదేశం' పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు మీద ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే..ఆయనపై ఎన్ని ఫిర్యాదులు, ఆరోపణలు వచ్చినా..ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఆయనపై చర్యలు తీసుకోవడానికి సంసిద్ధంగా లేరు. ఆయనపై ఏదో నామమాత్రపు విచారణ జరిపిస్తున్నారు. వందల కొద్ది అటవీ భూములను 'పెద్దిరెడ్డి' ఆయన కుటుంబం కొట్టేస్తే..అటు కేంద్ర అటవీశాఖ కూడా స్పందించడం లేదు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించాల్సిన రీతిలో స్పందించడం లేదు. అదే సమయంలో అటవీశాఖ మంత్రిగా ఉన్న 'పవన్‌కళ్యాణ్' కూడా ఈ విషయంపై మౌనం వహిస్తున్నారు. అసలు ఎందుకు 'పెద్దిరెడ్డి' అవినీతిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదో..? ఆయనపై చర్యలు తీసుకుంటే..వచ్చే నష్టం ఏమిటో తెలియక పార్టీ నేతలు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. కొందరు నేతలు

అయితే..'చంద్రబాబునాయుడు'కు 'పెద్దిరెడ్డి'కి ఉన్న ఒప్పందం వల్లే ఆయనపై ఈగవాలడం లేదని గుసగుసలాడుతున్నారు. మరోపక్క టిడిపిని సమర్థించే మీడియా 'చంద్రబాబు'పై విరుచుకుపడుతోంది. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? 'టిడిపి' ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన చేసిన అరాచకాలను 'చంద్రబాబు' మరిచిపోయారా..? ఇలా అయితే..ఎలా..? అంటూ కొందరు.. మరికొందరు అయితే..ఆయన ఇచ్చిన సొమ్ములకు ఆశపడి..ఆయనను వదిలేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. స్వయంగా 'చంద్రబాబు'ను వేధించినా. .ఆయనపై చర్యలు ఉండవా..? ఎందుకు ఈ విధంగా జరుగుతోందని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకుంటున్నారు. అయితే.. 'చంద్రబాబు' ఆయనపై చర్యలు తీసుకుంటే..ఆయన 'బిజెపి'లోకి వెళతారని, అందుకే ఆయనకు



'బిజెపి' రక్షణ లేకుండా చేయడానికే వ్యూహాత్మకంగా 'చంద్రబాబు' వ్యవహరిస్తున్నారని కొందరు అంటున్నారు. అయితే ఇది అంతగా అతకడం లేదు. అయితే..'పెద్దిరెడ్డి' లక్ష్యంగా రాజకీయాలు జరుగుతున్నాయని స్పష్టమవుతోంది. 'చంద్రబాబు' ఆయన విషయంలో మెతకగా వ్యవహరించడానికి 'బిజెపి'నే కారణం కావచ్చు. ఆయనను 'వైకాపా' నుంచి బయటకు తెస్తే..'జగన్' బలహీనమవుతారనే భావన 'చంద్రబాబు'లో ఉన్నట్లుంది. అందుకే 'పుంగనూరు'కు చెందిన 'రామచంద్రయాదవ్'ను కేంద్రహోంమంత్రి వద్దకు పంపారనే ప్రచారం సాగుతోంది. మామూలుగా అయితే..'రామచంద్రయాదవ్' స్థాయికి ఆయనకు హోంమంత్రి 'అమిత్‌షా' అపాయింట్‌మెంట్ దొరకదు. కానీ..ఆయన హోంమంత్రిని కలవడం వెనుక టిడిపి పెద్దలు ఉన్నారనే ప్రచారం ఉంది. ఆయనపై ఫిర్యాదు చేయంచడానికే.. 'రామచంద్రయాదవ్'ను ఢిల్లీకి పంపించారా..? అనే అనుమానాలు ఉన్నాయి. మరోవైపు వైకాపా నుంచి పలువురు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారనే ప్రచారం వైకాపాలో కలకలం రేగుతోంది. వారంతా మూకమ్ముడిగా 'పెద్దిరెడ్డి' నాయకత్వంలో బయటకు వస్తారని, దాంతో 'జగన్' పని అయిపోతుందనే అంచనాలతోనే 'పెద్దిరెడ్డి'పై చర్యలు లేవని మరి కొందరు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద..'పెద్దిరెడ్డి' వ్యవహారం ఏమిటో..తెలియక టిడిపిలో గందరగోళ పరిస్థితి నెలకొంటోంది.


- అడవి దొంగకు రక్షణ కల్పిస్తారా..?
- కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడతారా..?
- 'బాబు'పై విరుచుకుపడుతోన్న 'టిడిపి' సోషల్‌మీడియా...!
- హోంమంత్రి అమిత్‌షాను కలిసిన 'రామచంద్రయాదవ్'...!
- పెద్దిరెడ్డి' విషయంలో ఏమి జరుగుతోంది...?
- వైకాపాకు 'పెద్దిరెడ్డి' రాజీనామా చేస్తారా..?

# వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు



**అమరావతి:** జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం




ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ-ూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

**అమరావతి:** ఎపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసు కుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది.

ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్థ్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకా శాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్ని కలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

**న్యూఢిల్లీ:** వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు. '201924 మధ్య ఏపీలో మద్యం విధానం మార్చారు. మద్యాన్ని ప్రైవేటు షాపుల నుంచి ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఐదేళ్ల పాటు మద్యం లావా దేవీలు నగదుతోనే జరిగాయి. మద్యం షాపుల సిబ్బందినీ ఒప్పంద పద్ధతిలోనే నియమించారు. రూ.2,500 కోట్ల దిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీలో పదిరెట్లు పెద్ద స్కామ్ జరిగింది' అని సీఎం రమేశ్ ఆరోపించారు.

## గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**అమరావతి:** గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా

కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రోడ్డుప్రమాదంలో మృతుల సంఖ్య 8కి చేరిక

హైదరాబాద్ :ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

**న్యూఢిల్లీ:** బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు.

ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ూగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

'2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

**న్యూఢిల్లీ:** మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

**అమరావతి:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

అమరావతి: ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్‌ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్‌ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## రక్షణరంగంలో స్వావలంబనతో పాటు..ఎగుమతులు

బెంగళూరు:కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేందుకు కట్టుబడి ఉంది. ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్

కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.

# హాస్టల్ విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణి

**విద్యార్థులకు అందజేసిన పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర,పిజికల్ డైరెక్టర్ పాండురంగరాజు.**

**విద్యార్థులకు విద్యాతో పాటు క్రీడలు అవసరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుంకన్న.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని ప్రతి సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల కోసం టవల్స్ మరియు శారీరక వ్యాయామం కోసం ఆటలు ఆడుకోవడానికి కావాల్సిన క్రీడా వస్తువులైన టెన్నికాయిట్ రింగ్స్ 10, షటిల్ బ్యాడ్మింటన్ బ్యాట్స్ 4,చెస్ బోర్డ్స్ 5,క్యారమ్ బోర్డ్స్4,షార్టుపుట్, జావెలిన్ త్రో కర్ర,వాలీబాల్ 2,డిస్క్ త్రో వంటి క్రీడా పరికరాలను తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్ రైల్వే స్టేషన్లోని స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు ప్రభుత్వ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి పి. సుంకన్న ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె. నరేంద్ర ప్రసాద్,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పాండురంగరాజు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాస్టల్ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర వసతి గృహం అధికారి సుంకన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లోని విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల మానషిక శరీరక మానషిక వికాస ఆనందాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు క్రీడా కిట్లను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు పంపడం వాటిని విద్యార్థులకు మేము అందజేయడం సంతోషంగా ఉన్నదని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి వారి మానషిక శారీరక వికాషానికి మంచి పునాది వేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హై స్కూల్ హాస్టల్ సిబ్బంది మనోహర్,ఆనంద్, బాలస్వామి,హాస్టల్లోని విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి... కూటమి ప్రభుత్వం దే

**పత్తికొండ నూర్:(ఉదయం న్యూస్)**



పత్తికొండ పట్టణంలో తేరు బజార్ పరిసరాలు ప్రాంతంలో వందేలుగా రహదారి సౌకర్యం లేదు వీధిలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా ఉండేది దేవాలయాలకు వెళ్లే పాదరక్షకులు, వాహనదారులకు చాలా అవస్థలు పడుతూ వెళ్లేవారు. వర్షం పడితే చిత్తడి చిత్తడి ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు వేశారు దీంతో ఆ ప్రాంతంలో వందేళ్ళ కళ తిరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మండల మీటుకు అరాకొరగా హాజరైన ప్రజాప్రతినిధులు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



మంగళవారం నాడు జరిగిన మండల్ మీట్ కు మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ఆ రాకోరగా హాజరయ్యారని, వివిధ గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు వచ్చి గ్రామంలోని సమస్యలను అధికార దృష్టికి తీసుకురావడం కోసమే మండలమేట్ ను నిర్వహిస్తారు. కానీ బేతంచర్ల మండలంలో మాత్రం ప్రజా ప్రతినిధులు మండలమేటుకు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను గాలికి వదిలేసినట్లేనా? అని ప్రజల ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా మండలంలోని అందరు ఎంపీటీసీలు, సర్పంచులు వచ్చే మండల మీటింగ్ కు అందరూ హాజరయ్యే విధంగా చూసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

అమరావతి: కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ
సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు.
గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు.



## ప్రజా సమస్యలపై స్పందించండి: ఎం.పీ.పీ

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించాలని ఎం.పీ.పీ బుగ్గన నాగభూషణం రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు బేతంచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల మీటింగు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం.పీ.డీ.వో ఫజల్ రహిమాన్, ఎం.పీ.పీ బుగ్గ నాగభూషణం రెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది వేసవి కాలమని నిటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా పుట్టిన పిల్లలకు శిశు ఆధార్ పేరిట ప్రభుత్వము ఆధార్ సెంటర్ లను నిర్వహిస్తుందని పిల్లలకు ఆధార్ నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. విఆర్వోల వద్దా బియ్యం కార్డులకు సంబంధించిన డేటా, ల్యాండ్ రికార్డుకు సంబంధించిన డేటా వారి వద్దనే ఉంటుందని మీరు త్వరగా స్పందించి ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య (యూనిక్ ID) తప్పని సరి

**బేతంచర్ల, ఉదయం న్యూస్**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పీఎం కిసాన్ , అన్నదాత సుఖీభవ మరియు ఏ ఇతర పథకాలు వర్తించాలాన్న కూడా ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య (యూనిక్ ID) చేసుకోవాలి.దీనికి సంబంధించి రైతు సేవ కేంద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ లు ఈ ప్రక్రియను మొదలు పెట్టారని బేతంచర్ల మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఒక పట్టణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు రైతు సేవ కేంద్రాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని విశిష్ట సంఖ్య (unique ID) పొందాలన్నారు.ఈ విశిష్ట సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే PM కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ డబ్బులు పడతాయి.మంగళవారం నాడు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం మొదలు పెట్టారనిగుటు పల్లె గ్రామం లో హార్టికల్చర్ అసిస్టెంట్ రాజు నాయక్ మరియు MPEO బాలకృష్ణ పాల్గొన్నారు.

## పనుల త్వరగా తన పూర్తి చేయండి: డోన్ ఎమ్మెల్యే

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు రహదారి పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. బేతంచర్ల మండలంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని, పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పాలు సూచనలు సలహాలు అందజేశారు.

## హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

**అందరూ ముందుకు రావాలని ప్రధాని కీర్ స్టార్మర్ పిలుపు**

లండన్: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎ÷-లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

## శ్రీ వీరాంజనేయ స్వామి ప్రతిష్ఠ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బాలానగర్ అభయ ఆంజనేయస్వామి ఆలయములో పాత బజార్ శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజ స్తంభం,దేవత విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి ని సన్మానించి రోడ్ విస్తరణ సందర్భంగా మాట ఇచ్చిన ప్రకారం నిరంజన్ రెడ్డి ఆలయ నిర్మాణం కోసం గతములో 5లక్షల రూపాయలు కేటాయించి ఆలయ నిర్మాణంలో సహకారం అందించారు అని అన్నారు. కమిటీ సభ్యులు గౌరవ నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్, సూర్యవశం. గిరి,ఆలయ కమిటీ సభ్యులు గోనూర్. వెంకటయ్య, బండారి.మురళీ ,చిత్తారి .ప్రభాకర్, జినిగర్. రవి,ఎరుకల.బాలస్వామి,ఆర్.బి.రవి సాగర్, నీల స్వామి,ఎర్ర.శ్రీను,బీరయ్య యాదవ్ ,గాడిదల.బాలస్వామి,మన్నెం,పికిలి.రాములు,బక్క.శ్రీను,చిట్యాల.రాము, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకొన్న మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఖిల్లా ఘనపూర్ మండలం గట్టుకాడిపల్లి శ్రీ లక్ష్మీ అల్మెర్ మంగ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతములో గట్టుకాడిపల్లి దేవస్థానం,గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశామని ఈ దేవస్థానం దినదిన అభివృద్ధి జరుగుతుందని రాబోవు కాలంలో అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించి స్వామి వారి పట్టు వస్త్రంతో సన్మానించారు. గౌరవ నిరంజన్ రెడ్డి వెంట లక్ష్మమారెడ్డి, రాళ్ళ.కృష్ణయ్య, సామ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బయోటెక్ మరో ఘనత

**ఉదయం న్యూస్**




భారత్ బయోటెక్ మరో ఘనత ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా పాడి పశువుల చర్మ సంరక్షణకు రూపొందించిన లంపీస్కిన్ డిసీజ్కి భారత్ బయోటెక్ వ్యాక్సిన్ కనిపెట్టింది. కర్ణాటక రాష్ట్రంలోని మల్లూరులో లంపీస్కిన్ డిసీజ్ నివారణకు రూపొందించిన దివా మార్కర్ వ్యాక్సిన్ కు సోమవారం సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(CDSCO) ఆమోదం లభించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన మొట్టమొదటి వ్యాక్సిన్ అని భారత్ బయోటెక్ పేర్కొంది.

## లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఉదయం న్యూస్ అహోబిలాం**



ఆళ్లగడ్డ :-మండలంలోనిప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలాన్ని మంగళవారం మెగా సుప్రీం హీరో సాయి దుర్గ్ తేజ్ దర్శించుకుని లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎగువ దిగువ అహెూబిలం క్షేత్రాలలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి సాయి దుర్గ తేజ్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి
దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కుక్కల దాడిలో జింక పిల్ల మృతి

**దాచేపల్లి, ఉదయం న్యూస్, జనవరి 11**



: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం రాత్రి కుక్కల దాడిలో జింక పిల్ల మృతి చెందింది. తంగెడ గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి జింక పిల్ల గ్రామంలోనికి వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున గ్రామంలోని కుక్కలు జింక పిల్లపై దాడి చేయడంతో జింక పిల్ల మృతి చెందింది. ఈ మేరకు గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# రైతు భరోసా నిధులు విడుదల..!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా స్కీమ్ నిధులను విడుదల చేసింది. విడతల వారీగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తోన్న ప్రభుత్వం..తాజాగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు 2025, ఫిబ్రవరి 10న 2 వేల 223 కోట్ల నిధులు రిలీజ్ చేసింది. తొలి విడతలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. రెండు దశల్లో కలిపి ఇప్పటి వరకు మొత్తం 34 లక్షల 75వేల 994 మంది రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. రైతు భరోసా నిధులు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా. 15 వేలు కాకుండా 12 వేల ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే సీజన్?కు సంబంధించిన నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది.

## బాయ్స్ ప్రైవేట్ పార్ట్స్ టచ్ చేస్తు విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపల్..?

**మేడ్చల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బోడుప్పల్ శ్రీ బ్రీలియంట్ టెక్నో హై స్కూల్ లో రవీందర్ రావు అనే ప్రిన్సిపల్ 9-10 తరగతుల బాయ్స్ ప్రైవేట్ పార్ట్స్ టచ్ చేస్తున్నాడని విద్యార్థుల ఆరోపణ,స్కూల్ ముందు ఆందోళనకు దిగిన విద్యార్థులు, విద్యార్థి సంఘాలుఅయితే ప్రిన్సిపల్ రవీంద్రరావు మాట్లాడుతూ పిల్లలను సక్రమమైన మార్గంలో ఉంచాలని పిల్లల తల్లిదండ్రులు కోరినట్లు చెప్పారు.దానితో విద్యార్థులను పిలిచి మందలించే క్రమంలో టై, ప్యాంటు పట్టుకున్నానని అంతేగాని ఎలాంటి వేరే ఆలోచన నాకు లేదని తెలిపిన ప్రిన్సిపల్ రవీందర్ రావు.

## సమయం లేదు మిత్రమా పోరాటానికి బీఆర్ఎస్ రడీ: పాలిటిక్స్‌లో కేసీఆర్ మళ్లీ యాక్టివ్..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు చాలా ప్లస్ అవుతుందంటున్నారు పార్టీ నేతలు
సమయం లేదు మిత్రమా. ఇక రణమే అంటోంది ప్రతిపక్ష బీఆర్ఎస్. ఇప్పటివరకు అటు కేటీఆర్, ఇటు హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తమ గళం వినిపిస్తూ వస్తూనే ఉన్నారు. కానీ గులాబీ దళపతి మౌనం అటు బీఆర్ఎస్ క్యాడర్‌లో..ఇటు తెలంగాణ ప్రజల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది.
అయినా పెద్దగా రియాక్ట్ కానీ కేసీఆర్..ఈ మధ్యే కాంగ్రెస్ సర్కార్‌కు ఇండైరెక్ట్ వార్నింగ్ ఇచ్చారు. తాను కొడితే మామూలుగా ఉండదని ఇక బయలుదేరుడే అని ప్రకటించేశారు. ఈ నెలాఖరులోగా భారీ బహిరంగసభ పెడుదాం. అందరూ రావాలంటూ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే బీసీ కులగణన అంశాన్ని అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోందట బీఆర్ఎస్.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా కుదరకపోతే పార్టీ పరంగా ఇస్తామంటూ చెప్తోంది. అయితే కులగణన ప్రక్రియనే సరిగ్గా జరలేదని, రీసర్వే చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బీసీ జనాభాను ఐదున్నరశాతం తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చూపించారని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.ఇదే అంశాన్ని హైలెట్ చేయాలని ఫిక్స్ అయిందట గులాబీ పార్టీ. అందుకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో వరుసగా భేటీ అవుతూ. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను తప్పిందని ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కామారెడ్డి వేదికగా బీసీ సభ నిర్వహించి. సమరం శంఖం పూరించబోతుందట ఈ సభకు గులాబీ దళపతి కేసీఆర్ హాజరు కాబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కులగణనే ప్రధానాంశం?కులగణనతో తమకు ఎంతో మైలేజ్ వస్తుందని హస్తం పార్టీ నేతలు భావిస్తే అంతా తప్పుల తడక అని ప్రతిపక్షాలతో పాటు బీసీ సంఘాలు గళమెత్తుతున్నాయి. దీంతో రాజకీయమంతా బీసీ జనాభా చుట్టే తిరుగుతోంది. కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలు ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బీసీ కులగణను పొలిటికల్ ఎజెండాగా మార్చుకుంటుంది.కులగణన సర్వే రిపోర్ట్ ఓ చిత్తు కాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని రేవంత్ సర్కార్‌ను కార్నర్ చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ బీసీ నేతలతో సమావేశమై చర్చించారు. కులగణనపై సాకులు చెప్పొద్దని. రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.అయితే ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గమనిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. బీసీ కులగణన అంశంతోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. అదే కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్లు, కులగణన అంశంపై పోరు మొదలు పెట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఈ నెలాఖరులో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది కారు పార్టీ
ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తారా?కామారెడ్డి బీసీ ఆందోళన సభకు అధినేత కేసీఆర్ హాజరవ్వనున్నారని, అక్కడి నుంచే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ గంభీరంగా గమనిస్తున్నానని, తాను కొడితే మాములుగా ఉండదని చెప్పిన కేసీఆర్ కామారెడ్డి నుంచి సింహగర్జన స్టార్ చేయనున్నారట.ఇప్పుడు సభ పెడితే బీసీ కులగణనపై నిరసన తెలపడంతో పాటు. కేసీఆర్ రంగంలోకి దిగితే స్థానిక సంస్థల్లో పార్టీకి లాభం చేకూరుతుందని కేటీఆర్ సహా ముఖ్యనేతలంతా భావిస్తున్నారట. అందుకే సార్ రంగంలోకి దిగబోతున్నారని చెబుతున్నారు గులాబీ పార్టీ లీడర్లు.బీసీ సభతో కేసీఆర్ పొలిటికల్‌గా యాక్టీవ్ అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు చాలా ప్లస్ అవుతుందంటున్నారు పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గులాబీ దళపతి పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారు బీసీ సభ తర్వాత కేసీఆర్ పోరు ఎలా ఉండబోతోందో చూడాలి మరి.

# ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 51వ వర్ధంతి కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



మంగళవారం ఉదయం అమర గాయకులు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 51వ వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డ గవర్నమెంట్ కాలేజీ ఎదురుగా ఆయన చిత్రపటానికి శ్రీ లలిత కళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర రెడ్డిగారు మరియు ఘంటసాల అభిమానులు అందరూ కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పాడిన పాటలను మైకు ద్వారా భక్తులకు వినిపించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు . ఈ కార్యక్రమంలో గ్యాస్ పుల్లయ్య, లక్ష్మిరెడ్డి, సాంబశివుడు,ప్రసాదు, నాగరాజు, వివేకానంద ప్రసాదు, సుదర్శనం,చంద్రయ్య,సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు,రామ సుబ్బారెడ్డి రామాచారి నాగేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# కుంభల నూరు దగ్గర బ్రిడ్జికం బ్యారేజ్ నిర్మిస్తున్నారు.

**ప్రభుత్వం మౌనం వీడి వెంటనే స్పందించాలి. కుడి వైపు కెనాల్ నిర్మించాలి.**

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.:- లికె. ప్రభాకర్ రెడ్డి**

**కౌతాలం ఉదయం న్యూస్ :**






మండలం ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి ,కరువు కాటకాలకు గురి అవుతూ మండలంలో వలసలు ,ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి. వలసల నివారణ కొరకు తుంగభద్ర నదిపై వరద కాలువ ,లేదా బ్రిడ్జికం బ్యారేజ్ నిర్మిస్తున్నారు. మన ప్రభుత్వము కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఇరువర్గాల రైతులకు న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేసి రైతులకు సాగునీరు అందించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కె వెంకటేశులు రైతు సంఘం బృందం ఈరోజు ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడి రైతుల బాధలు తెలుసుకోవడం జరిగింది.తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మించడం వల్ల రెండు రాష్ట్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అలాగే మంత్రాలయం నియోజకవర్గం ఉన్నారు మండలాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు .బ్యారేజీ నిర్మిస్తే రెండు రాష్ట్రాల రైతులకు మేలు కలిగే రీతిలో నిర్మించాలని ,అదే రకంగా కర్నూలు జిల్లాలో కింద భాగంలో ఉన్న రైతులకు కూడా ఇబ్బంది కలిగించే రీతిలో ఉండరాదని ఆయన అన్నారు. మేం రైతు సంఘం గా గత 20 సంవత్సరాలుగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మంత్రాలయం నియోజకవర్గం ,ఆదోని నియోజకవర్గం ,ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు ప్రాంతాల వరకు త్రాగునీరు, సాగునీరు అందించవచ్చని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారాయుడు కి పలు దఫాలుగా ,ప్రభుత్వాలకు విన్నవించినారు. మేము రైతు సంగం గా కూడా దపదపాలుగా కార్యక్రమాలు నిర్వహించడం ,పాదయాత్రలు చేయడం ,ఇరిగేషన్ అధికారులకు ,మంత్రులకు, ముఖ్యమంత్రులకు విన్నవించిన , ఈ ప్రభుత్వాలకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు ఇప్పటికైనా. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు ,నాయకులు మంత్రులు వెంటనే స్పందించి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ కొరకు సాగునీరు అందించి రైతులను రక్షించాలని రైతు సంఘం గా డిమాండ్ చేశారు.ఈ బృందంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. మల్లయ్య ,మండల కార్యదర్శి బి ఈరన్న ,రైతు సంఘం నాయకులు హనుమంతు, రామాంజనేయులు ,గ్రామ ప్రజలు నాగేష్, మా దేవా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన చట్టాలు హక్కులు కాలరాస్తే సహించం

**కదం తొక్కిన ఆదివాసి గిరిజన సంఘలు,**

**(అరకులోయ ఉదయం న్యూస్,)**




1/70 చట్టాన్ని సవరణ చేయాలని అయ్యన పాత్రుడు చేసిన వాఖ్యల పై గిరిజనులు కదం తొక్కారు. అరకులోయ మండల కేంద్రంలోని వేకువ జామున ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో అఖిల పక్షం నేతలు ,గిరిజన జేఏసి , ప్రజా సంఘాలు, బంద్ నిర్వహించారు. బంద్ లో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ కుంభ రవి బాబు , అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం పాల్గొని మద్దతు తెలిపారు. మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు ఉన్నటువంటి 1/70 చట్టం.ఆదివాసి ప్రజానికానికి గుండె కాయల ఉన్న చట్టాన్ని విశాఖపట్నం లో నిర్వహించిన సదస్సులో శాసన సభ స్పీకర్ అయ్యన పాత్రుడు 1/70 చట్టాన్ని సవరణ చేస్తే గిరిజన ప్రాంతంలో టూరిజంగా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించడం సబబు కాదని వ్యాఖ్యలు అయ్యన పాత్రుడు చేసింది కాదని ఈ ప్రకటన వెనకాల రాష్ట్ర ప్రభుత్వం కుట్ర ఉందన్నారు.గిరిజన చట్టాలు , హక్కుల్ని కాల రాస్తే సహించేది లేదని గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే 1/70 చట్టాన్ని సడలింపు చేస్తేనే అభివృద్ధి చెందుతుంది అనడం మూర?త్వమే నని పెట్టుబడులతో చేయలేర అంటూ ప్రభుత్వం పై ద్వజమెత్తారు.రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజల అభివృద్ధి , సంక్షేమం కోసమేనని గిరిజన చట్టాలు , హక్కుల జోలి కొస్తే చూస్తూ ఊరుకోబోమని చెప్పారు.ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల దేవ్ , అలాగే కాంగ్రెస్ అరకు ఇన్చార్జి పాచి పెంట శాంతి కుమారి , గిరిజన సంఘం మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ 1/70 చట్టం సవరణ చేస్తేనే ఆదివాసి గిరిజన ప్రాంతం టూరిజం గా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించడం సరికాదని ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ఆదివాసి ప్రజానికానికి క్షమాపణలు చెప్పాలని ఆదివాసి గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తోందన్నారు.ఎందుకంటే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విజన్ 20 /47 పేరు తో తీసుకొచ్చినట్టు వంటి అంశంలో 1/70 చట్టం సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని 1/70 చట్ట సవరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలియపరచాలన్నారు.గిరిజన ప్రాంతంలో ఉన్న ఆదివాసి లకు పెట్టు బడులు పెట్టడానికి డబ్బు లు లేవు వాళ్లకు చేత కాదు, ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారని ఆదివాసి లను అవహేళన చేసి మాట్లాడటం బాధాకరమని ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తోందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి ల మీద చిత్త శుద్ధి ఉంటే గిరిజన చట్టాలు , హక్కుల ను పరిరక్షించి వందకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు
గిరిజనులు కు కల్పించి ఆదివాసి ల మీద చిత్త శుద్ధి నిరుపించుకోవాలని అన్నారు.అలాగే ఆదివాసి స్పెషల్ డిఎస్సీ కేటాయించి
గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు , హక్కుల ను కాపాడాలన్నారు.ఇప్పటికే జివో నెంబర్ 3 రద్దు చేయడంతో గిరిజన నిరుద్యోగులు వందకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు పొందలేక నష్టపోతున్నారని అన్నారు.అలాగే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో ఆమోదం తెలిపారని ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.1/70 చట్టం జోలికి వస్తే ఆదివాసి లు బంద్ ను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అఖిల పక్ష నేతలు వైసీపీ కాంగ్రెస్, గిరిజన ప్రజ సంఘ నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ రీ ఓపెన్ త్వరగా చేయాలి. మా పోరాట ఫలితంగా వచ్చిన నిధులను ఉపయోగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్.ఈరోజు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ని కలిసి వారితో పై అధికారులకు మాట్లాడించిన అఖిలపక్ష ఐక్యవేదిక.%DM% గారితో సతీష్ యాదవ్ మాట్లాడుతూ పాత బస్టాండు రీ ఓపెన్ చేయడానికి తొమ్మిది లక్షల 60 వేల రూపాయలు వచ్చి చాలా కాలం అవుతుంది కానీ పనులు ముందుకు సాగడం లేదని, మీరు స్వయంగా విలేకరులకు ప్రెస్ మీట్ పెట్టి త్వరగా చేస్తానని చెప్పారు మరి ఎందుకు ఆలస్యం అవుతుంది అని ప్రశ్నించారు. ఇది లీజ్ కు ఇచ్చిన రాజా వారి ట్రస్టు తో మాట్లాడామని, వారితో లెటర్ ఇప్పిస్తామని ఐక్య వేదిక నాయకులు డీఎం కు చెప్పారు.
ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు మూడు సంవత్సరాలుగా పోరాడి సాధించిన పాత బస్టాండు రీ ఓపెన్ కు ఎవరు అడ్డుపడుతున్నారు చెప్పాలని, పై విషయాలు తెలియని కొత్తగా వచ్చిన అధికారులకు అర్థం కాక కొందరి ఒత్తిడితో వేరే వేరే ప్లాన్లు వేస్తున్నారని, కానీ రాజా రామేశ్వరావు అది పాత బస్టాండ్ కొరకే లీజుకి ఇచ్చారని దాన్ని మార్చడానికి వీలు లేదని డిఎం కి, మరియు ఆర్ ఎం కి తెలియజేశారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తొందరగా పనులు పూర్తి చేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిఎం ద్వారా R M గారిని కోరడం జరిగింది.పెద్దమందడి మండలానికి చెందిన ఎమ్మెల్యే దీనిపై చొరవ తీసుకుని పాత బస్టాండు ప్రారంభం చేయించి, పెద్దమందడి మీదుగా మహబూబ్నగర్, హైదరాబాద్ పట్టణాలకు బస్సులు నడిపించాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, గిరిజన విద్యార్థి రాష్ట్ర నాయకులు శివ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, బీసీ సంఘం నాయకులు యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గోవిందు, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యమేల !

**-యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విమర్శ.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబులు ఆరోపించారు.మంగళవారం సాయంత్రం యూటీఎఫ్ భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను ఆరుమాసాల లోగా చెల్లిస్తామని, ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మారుస్తూ వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన జీవో 117 ను రద్దు చేస్తామని, సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి మెరుగైన పెన్షన్స్ స్కీం విధానాన్ని అమలు చేస్తామని హామీలిచ్చారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాలుగా తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను నమ్మి, కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని, తమ ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందని భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించడం తగదన్నారు. అధికారం చేపట్టి ఎనిమిది మాసాలు అవుతున్నా కనీసం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రివర్స్ పిఆర్సీని పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం మెరుగైన వేతనాలను అమలు చేస్తుందని ఆశించి భంగపాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2023 జూలై మాసం నుండి నూతన పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీసం కమిషన్ ను సైతం నియమించకపోవడం పట్ల ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి 26 వేల కోట్ల ఆర్థిక బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ, కంటి తుడుపు చర్యగా కేవలం 1300 కోట్లను మాత్రమే చెల్లించి, మిగతా బకాయిల చెల్లింపు పట్ల మౌనం దాల్చారన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి మెరుగైన విధానాన్ని అమలు చేస్తామన్న ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు ఆ ఊసెత్తకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ డిఎ లు సైతం చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగ వినాశకారి అయిన 117 జీవోను బేషరతుగా రద్దు చేస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట తప్పుతూ విలీన విద్య పేరుతో ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ చర్యల వల్ల పేదలకు ప్రభుత్వ విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాటు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన విధానాల వల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం దాపురించిందన్నారు.
ఒకపక్క ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూనే మరోపక్క ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలను
వేగవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, దీంతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు పిలిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. 12వ పిఆర్సీని తక్షణం ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి చెల్లింపులు చేపట్టాలని, సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

# తహాశీల్దారుపై చర్యలకు లోకాయుక్త ఆదేశాలు

**పట్టా రద్దుకు లోకాయుక్త సిఫారసు. ప్రభుత్వ భూములను ఆన్ లైన్ ఎక్కించుకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశాలు.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

, బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం తహాశీల్దారు కార్యాలయంలో గతంలో తహాశీల్దారుగా విధులు నిర్వర్తించిన శేషారామ్ సింగ్, మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఎం.దక్షిణామూర్తి, గ్రామ రెవిన్యూ అధికారులు ఎస్. రామకృష్ణారెడ్డి, కె. ఓబులయ్యల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించినట్లు ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త పోతుగంటి సయ్యద్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరితో పాటుగా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆన్ లైన్ ఎక్కించుకున్న పువ్వాడి క్రిష్ణమూర్తి, ఎం.గురవయ్య కె. వెంకటరామయ్య, ఎస్. రామమూర్తి లపై క్రిమినల్ కేసులు నమోదుకు లోకాయుక్త ఆదేశించినట్లు తెలిపారు.

2023లో రంగసముద్రం రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1188-2 %జు%, లోని విస్తీర్ణం 3 ఎకరాలు ప్రభుత్వ భూమిని పువ్వాడి కృష్ణమూర్తికి వెబ్ లాండ్ ఆన్ లైన్ నందు నమోదు చేసి పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేశారని తెలిపారు.



సర్వే నెంబర్ 1188-6 లోని, విస్తీర్ణం య 11-50 సెంట్లు ప్రభుత్వ భూమిని డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన ఎం.గురవయ్య,కె. వెంకటరామయ్య, ఎస్ రామమూర్తి ల పేరుతోటి వెబ్ లాండ్ ఆన్ లైన్ నందు నమోదు చేసి పట్టాదారు పాస్ బుక్ లు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులకు నష్టం కలిగించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన తహాశీ ల్దారు తో పాటుగా, రెవిన్యూ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు, ప్రజల ఆస్తులను కాపాడవలసినదిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై స్పందించిన లోకాయుక్త జడ్జి వారు విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన అప్పటి తహాశీల్దారు శేషారామ్ సింగ్, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఎం. దక్షిణామూర్తి, గ్రామ రెవిన్యూ అధికారులు రామక్రిష్ణారెడ్డి, కే. ఓబులయ్యలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అదేవిధంగా అక్రమంగా ప్రభుత్వ భూములను ఆన్ లైన్ ఎక్కించుకున్న పువ్వాడి క్రిష్ణమూర్తి, ఎం.గురవయ్య, కె. వెంకటరామయ్య, ఎస్ రామమూర్తి ల కు మంజూరు చేసిన పట్టాదార్ పాస్ బుక్ లు రద్దుపరచి, వెబ్ లాండ్ ఆన్ లైన్ నమోదులు తొలగించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయటంతో పాటుగా అక్రమంగా ప్రభుత్వ భూములు ఆన్ లైన్ ఎక్కించుకున్న ప్రైవేట్ వ్యక్తులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# దేశంలో రవాణా వ్యవస్థ రూపురేఖలు మార్చనున్న "పీఎం గతి శక్తి యోజన"

**బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 11**

పీఎం గతి శక్తి యోజన పథకం ద్వారా దేశంలో రోడ్డు, రైలు, వాయు, జల రవాణా వ్యవస్థల రూపు రేఖలు మారనున్నాయి అని బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పిడుగురాళ్లలో విలేకరులతో మాట్లాడుతూ, భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తుంది అని, సరైన ప్రణాళికలను అమలు చేయడం కోసం "పీఎం గతి శక్తి"తో



"జాతీయ మాస్టర్ ప్లాన్" అమలు కోసం 1600 డేటా లేయర్లు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. గతి శక్తి ప్లాట్ ఫారమ్ భారీ మౌలిక సదుపాయాలకు ఆధారమైనది అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పిడుగురాళ్ల రూరల్ మండల అధ్యక్షుడు వెంకయ్య, రామారావు, వీరాంజనేయులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలి

**రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎక్కడ... ?**

**విపరీతంగా పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు.**

**ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మండల వైసిపి నాయకులు.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాస రెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి,నియోజకవర్గ వైసిపి ఐటి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి ఎస్టి సెల్ అధ్యక్షులు భీమా నాయక్,వైసిపి సోషల్ మీడియా ప్రతినిధి బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి లు అన్నారు.మంగళవారం తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహంలో మండల వైసిపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో వైసిపి మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఇప్పటికే పలువురు నాయకులకు పార్టీలో వివిధ పదవుల ను అధిష్టానం ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో మరి కొంతమంది నాయకులకు, పార్టీ కార్యకర్తలకు పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.వైసిపి పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వైసీపీ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుతం గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని త్వరలో వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధం అవుతామని తెలిపారు.నారా చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పించన్లు మాత్రమే అందిస్తున్నారని, అందులోనూ కోతలకు సిద్ధమవుతున్నారని అన్నారు.ఆర్థిక సమస్యలు అంటూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినప్పుడే అప్పటి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని తాను ఇస్తున్న పథకాల కంటే ఎక్కువగా చంద్రబాబు సంక్షేమ పథకాలను ఇవ్వలేరని చెప్పారని తెలిపారు.కానీ 14 ఏళ్లు సీఎంగా,ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థికమంత్రిగా పని చేసిన చంద్రబాబు తో పాటు బీజేపీ నేతలు,పవన్ కళ్యాణ్ లు మేమున్నాం సూపర్ సిక్స్ అమలు చేస్తాం అంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారని తెలిపారు.ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పులు చేశారని చెబుతూనే సంపద సృష్టించి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామంటూ చంద్రబాబు అన్నారన్నారు.ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు తీరా ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలేదని అన్నారు.అందువల్ల ఈ పథకాల అమలు చేసే విధంగా తాము ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి వైస్ సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు రత్న నాయక్,రాతన సురేష్,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం..

**స్వచ్ఛందంగా కిరాణా దుకాణాలు మూసివేత...**

**దుంబ్రిగుడ ఉదయం న్యూస్**

అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం పై అనుచిత వాక్యాలు చేసినందుకు దానిని నిరసిస్తూ అఖిలపక్ష నాయకులతోపాటు పలు ప్రజాసంఘాలు మండలంలోని మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతం అయింది. దుంబ్రిగుడ, కించమండ, అరకు సంతబయాలలో స్వచ్ఛందంగా కిరాణా దుకాణాలు మూసివేశారు. ప్రధానంగా



మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద గిరిజన సంఘమా ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులు తో పాటు పలు ప్రజా సంఘాలు, అల్లూరి యువజన సేవా సంఘం, నిరు ద్యోగ యువ కులు రోడ్డుపై బైఠాయించి పలు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 170 చట్టంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని తక్షణమే అయ్యన్నపాత్రుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే 170 చట్టం పటిష్టంగా అమలు చేయాలని పలు అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, అల్లూరి యువజన సేవా సంఘం, పలు ప్రజా సంఘాలు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకూ 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పని సరి... ఏవో రవి

**మద్దికేర:ఉదయం న్యూస్**

ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.మంగళవారం రోజున మద్దికేరలోని రైతు సేవ కేంద్రాలలో ఆయన మాట్లాడుతూ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికీ గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ (యూసీ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.వ్యవసాయ రంగాన్ని



పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మద్దికేర మండలంలోని ప్రతి రైతుసేవ కేంద్రం నందు గల వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రవి తెలియచేసారు.రైతు సేవా కేంద్రం-2 ను సందర్శించి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జాకీర్ హుస్సేన్ మరియు రైతు సహోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అభివృద్ధి పనులు శంకుస్థాపనలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనే కాంగ్రెస్ పార్టీ పూర్తి దృష్టి సారిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలోని పలు గ్రామాలలో CC రోడ్లకు డ్రైనేజీల నిర్మాణాలకు BT రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా సూరాయిపల్లి గ్రామంలో CRR, SC P నిధులు 5 లక్షల వ్యయంతో CC రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఉప్పర్ పల్లి గ్రామంలో ఉప్పరపల్లి నుంచి మంగంపల్లి గ్రామానికి రూ.2 కోట్ల 53 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎస్సీ కాలనీలో Crr scp నిధుల నుంచి 10 లక్షల వ్యయంతో నిర్మించే CC రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు.సోలిపురం గ్రామంలో crr scp నిధుల నుంచి 15 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.రుక్కనపల్లి గ్రామంలో crr scp నిధుల నుంచి 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారుఆగారం గ్రామంలో crr scp నిధుల నుంచి 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కమలుద్దీన్ పురం గ్రామంలో crr scp నిధుల నుంచి 30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు డ్రైనేజీలకు పనులకు సంబంధించిన శంకుస్థాపనలు చేశారు.వెంకటం పల్లి crr scp, mgnregs నిధులు 20 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఖిల్లా గణపవరం మండల కేంద్రంలో crr scp, mgnregs నిధులు 30 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణాలకు. శంకుస్థాపనలతో పాటులిSdf నిధులు 2 లక్షల 50 వేలతో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులుతదితరులు పాల్గొన్నారు

# సమాజానికి అక్కరకు వచ్చే మేధావులు, ఉపాధ్యాయులకు సన్మానం చేయడం మాకు లభించిన గొప్ప వరం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అలాగే ప్రజాసేవ పేరుతో అవినీతి చేసే అక్రమార్కులకు సన్మానం చేయడం సిగ్గుచేటు.అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా. ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలో, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గణిత అవధాని, రిటైర్డ్ టీచర్ అనంతప్ప యాదవ్ ని, ప్రముఖ కార్టూనిస్టు రేపు రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి పురస్కారం పొందనున్న, రిటైర్డ్ టీచర్ శేషి రెడ్డిని అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ గణిత అవదానిగా పేరు తెచ్చుకున్న, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గణిత శాస్త్ర రిటైర్డ్ ఉపాధ్యాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా అవలీలగా గణిత శాస్త్ర విజ్ఞానము అందిస్తున్న అనంతప్ప యాదవు ను సన్మానించడం మా అదృష్టమని, అలాగే మీలో ఎవరు కోటీశ్వరుడు ప్రోగ్రాం తో రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ కార్టూనిస్టు, రిటైర్డ్ టీచర్, శేషిరెడ్డి కి రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున రవీంద్రభారతిలో పురస్కారం అందజేస్తున్న సందర్భంగా వారిని కూడా ఘనంగా సన్మానించడం జరిగిందని.కానీ వనపర్తి మేధావులు సంఘసంస్కర్తలు, రాజకీయ ప్రముఖులు ఆలోచించి అవినీతిపరులకు, విక్రమార్కులకు సన్మానాలు చేయకుండా, ఇలాంటి సమాజానికి పనికివచ్చే ఇంటలెక్చువల్సుకు సన్మానాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బిసి నాయకులు గౌని గాడి యాదయ్య, శివకుమార్, మోహన్ గౌడ్, విజేత రాములు, వెంకటేష్, నాగరాజు, రామస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ప్రారంభం

**తుగ్గలి:ఉదయం న్యూస్**



రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు,మండల పరిధిలోని గల రైతులందరూ త్వరితగతిన విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలియజేశారు. మంగళవారం రోజున ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొనిరావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు,ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు.రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతులు గుర్తించడంలో తోడ్పడి,వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు,పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ,పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ,రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు,సూక్ష్మ సేద్యంపై రాయితీ,పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలుకలుగుతుందని, సత్వర పరిహారం పొందుటకు ఉపయోగపడుతుంది.నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ,వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి,రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు.ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు,ముమ్ముందు కౌలు రైతులకు,భూమిలేని వ్యవసాయ కూలీలు,ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. రైతులకు సంబంధించిన ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని రైతుల గ్రామాల పరిధిలోని గల రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు,ఎంపీఈఓ లు,వివిఏ లు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారానే రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు.**

**రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను త్వరితగతిన చేయించుకోవాలి.**

**మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్.**



## అనంతపురం పోలీసులకు చిక్కిన మోస్ట్ వాంటెడ్ ధార్ గ్యాంగ్..

అనంతపురంలో ఇటీవల జరిగిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. జనవరి 22న రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటశివారెడ్డితో పాటుగా మరికొన్ని ఇళ్లల్లో దొంగతనం జరిగింది. పెళ్లి కోసం దాచుకున్న నగలను దొంగలు చోరీ చేశారు. సుమారు రూ.3.5 కోట్ల విలువైన బంగారం, వజ్రాలతో పాటుగా.. రూ.20 లక్షల నగదును దొంగతనం చేసినట్లు తెలిసింది. ఈ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్న పోలీసులు.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపారు. ఎట్టకేలకు చోరీకి పాల్పడిన దొంగల ముఠాను పట్టుకున్నారు. దొంగతనం చేసింది మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ ధార్ గ్యాంగ్‌గా పోలీసులు గుర్తించారు.

అనంతపురంలో సంచలనం రేపిన రాజహంస స్వీట్ హోమ్స్‌లో చోరీ కేసును పోలీసులు ఛేదించారు. అనంతపురంలో బెంగళూరు జాతీయ రహదారికి సమీపంలోని రాజహంస స్వీట్ హోమ్స్‌లో జనవరి నెలలో భారీ చోరీ జరిగింది. జనవరి 22వ తేదీ వెనుక వైపు నుంచి గోడ దూకి లోపలికి వచ్చిన దొంగలముఠా.. మూడు ఇళ్లలో నగదు, బంగారం దోచుకెళ్లింది. మాస్కులు ధరించిన నలుగురు దుండగులు తెల్లవారుజామున రాజహంస స్వీట్ హోమ్స్‌లోకి గోడ దూకి ప్రవేశించారు. అనంతరం 8, 15, 34 విల్లాల్లో చోరీలకు పాల్పడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కొండ్రెడ్డి వెంకటశివారెడ్డికి చెందిన 34వ విల్లాలోకి ప్రవేశించిన దొంగలు.. భారీగా బంగారం, నగదు దోచుకెళ్లారు. కుమార్తె పెళ్లి కోసం కొనుగోలు చేసిన నగలు, నగదు చోరీ చేశారు.

అలాగే కదిరి డీఈ శివశంకర్ నాయుడుకు చెందిన 15వ విల్లాలోకి ప్రవేశించిన దొంగలు.. 3 తులాల బంగారం, కిలో వెండి రూ.62 వేల నగదు చోరీ చేశారు. ఎనిమిదో విల్లాలో ఉంటే రంజిత్ అనే వ్యక్తి ఇంట్లోనూ చోరీ చేశారు. మొత్తం కలిసి మూడున్నర కోట్లు విలువైన బంగారం, రూ.20 లక్షల వరకూ నగదు చోరీ జరిగినట్లు తెలిసింది. దీనిపై కేసు నమోదుచేసిన పోలీసులు.. ఛాలెంజింగ్‌గా తీసుకుని దర్యాప్తు జరిపారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. అలాగే దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు ఈ దొంగలముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగతనం చేసింది దేశంలోనే మోస్ట్ వాంటెడ్ ముఠాగా ఉన్న ధార్ గ్యాంగ్‌గా పోలీసులు గుర్తించారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ ముఠాను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు టెక్నాలజీ సాయం తీసుకున్నారు. ధార్ గ్యాంగ్ మీద రెండు తెలుగు రాష్ట్రాలతో పాటుగా తమిళనాడు, గుజరాత్‌లోనూ కేసులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోనే ధార్ గ్యాంగ్ మీద 32 కేసులు ఉన్నాయని.. నాలుగు రాష్ట్రాల పోలీసులు వీరి కోసం వెతుకుతున్నారని అనంతపురం ఎస్పీ జగదీష్ వెల్లడించారు. గ్యాంగ్ లీడర్ నారూ పచావర్ సహా ఈ గ్యాంగ్‌లోని ముగ్గురు మాత్రమే పోలీసులకు చిక్కినట్లు ఆయన వివరించారు. వీరి వద్ద నుంచి రూ.90 లక్షలు విలువ చేసే బంగారం, వజ్రాలు, రూ.19.35లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## బడి ప్రారంభమైన రోజే పంపిణీ..!



రాష్ట్రంలోని విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల తరగతులకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో కీలక చర్యలు చేపట్టింది. వేసవి సెలవులు పూర్తైన తర్వాత.. పాఠశాలలు పునః ప్రారంభమైన నాటి నుంచే విద్యా బోధన జరిగేలా, స్కూలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పాఠశాలల పునఃప్రారంభమైన రోజే అందించేందుకు కసరత్తు చేపట్టింది. ఈ క్రమంలోనే ఒకటో తరగతి నుంచి ఐదో తరగతికి సంబంధించి పాఠ్యపుస్తకాల ముద్రణను ప్రారంభించారు. ఏపీ విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల ముద్రణ మొదలైంది.

పాఠ్యపుస్తకాల ముద్రణ ప్రక్రియలో భాగంగా.. గతేడాది పేపర్ సరఫరా, ముద్రణకు ఏపీ విద్యా శాఖ ఒకే టెండర్ నిర్వహించింది. అయితే ఈసారి పేపర్ సరఫరా, ముద్రణకు వేర్వేరుగా టెండర్లు పిలిచారు. మొత్తం మూడు సంస్థలు ఇందుకు ఎంపికైనట్లు తెలిసింది. తాజాగా ఒకటి నుంచి ఐదో తరగతి పుస్తకాల వరకూ ప్రింటింగ్ మొదలైంది. తప్పులు లేకుండా వీలైనంత త్వరగా పుస్తకాల ముద్రణ పూర్తి చేసి ఏప్రిల్ చివరి నాటికి పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రాలకు తరలించారని విద్యా శాఖ అధికారులు భావిస్తున్నారు. మే చివరి నాటికి పాఠ్యపుస్తకాలను స్కూళ్లకు చేర్చే లక్ష్యంతో పనిచేస్తున్నారు. వేసవి సెలవులు పూర్తైన తర్వాత జూన్‌లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. స్కూళ్లు రీఓపెనింగ్ అయిన రోజునే.. పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని ఏపీ విద్యా శాఖ భావిస్తోంది.

మరోవైపు వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది. జూన్‌లో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని ఇప్పటికే ఏపీ మంత్రులు పలుసార్లు స్పష్టం చేశారు. ఈ పథకం కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000 అందిస్తామని.. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి సర్కారు హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలు చేస్తామని.. ప్రభుత్వం చెప్తోంది. అమ్మ ఒడి పేరుతో గత వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే.

# లడ్డూ ప్రసాదంలో వెంట్రుకలు.. సారీ చెప్పిన మంత్రి..

విజయవాడ కనకదుర్గమ్మ ప్రసాదంలో వెంట్రుక కనిపించడం కలకలం రేపింది. ఓ భక్తుడికి ఇలాంటి అనుభవం ఎదురైంది. దీంతో దుర్గ గుడి ప్రసాదంలో నాణ్యత లేదంటూ ఆ భక్తుడు సోషల్ మీడియాలో ఈ ఫోటోలను పంచుకున్నారు. తన ఫిర్యాదు దేవాదాయ శాఖ మంత్రికి చేరాలనే ఉద్దేశంతో ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ట్యాగ్ చేశారు. దీంతో భక్తుడి ఫిర్యాదుపై రామనారాయణరెడ్డి స్పందించారు. జరిగిన దానిపై క్షమాపణలు తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకునేందుకు నిత్యం భారీగా భక్తులు తరలి వస్తుంటారు. దుర్గమ్మను దర్శించుకుని ఆలయంలో అందజేసే ప్రసాదాలు స్వీకరిస్తూ ఉంటారు. అయిత విజయవాడ దుర్గ గుడి ప్రసాదంలో వెంట్రుకలు కనిపించడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. ఓ భక్తుడికి ఇలాంటి అనుభవం ఎదురు కాగా.. సదరు భక్తుడు సోషల్ మీడియాలో దీనిని పోస్ట్ చేశారు. విజయవాడ దుర్గ గుడి లడ్డూ ప్రసాదంలో నాణ్యత లేదని ఆరోపించారు. ఉదయం ఓ లడ్డూలో తనకు వెంట్రుక కనిపించిందని.. తన భార్య కొనుగోలు చేసిన లడ్డూలోనూ వెంట్రుకలు కనిపించడంతో తాను నిర్ఘాంతపోయినట్లు ట్వీట్ చేశారు. లడ్డూకు సంబంధించిన ఫోటోలను అందుకు జతచేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ మంత్రులు నారా లోకేష్, ఆనం రామనారాయణ రెడ్డిలను ట్యాగ్ చేశారు.

దుర్గ గుడి లడ్డూలపై భక్తుడు చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో భక్తుడి ఫిర్యాదుపై ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. భక్తుడికి క్షమాపణ తెలియజేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని భక్తుడికి హామీ ఇచ్చారు. త్వరలోనే ఆలయం కిచెన్‌ను తాను సందర్శిస్తానని.. అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు.





ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు విజయవాడ దుర్గ గుడిలో తాగునీటి సమస్యపైనా గత నెలలో కొంతమంది భక్తులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై నారా లోకేష్ సత్వరమే స్పందించడంతో సమస్య పరిష్కారమైంది.

విజయవాడ దుర్గ గుడిలో తండేల్ టీమ్

మరోవైపు తండేల్ చిత్రయూనిట్ దుర్గమ్మను దర్శించుకుంది. హీరో నాగ చైతన్యతో పాటుగా ఇతర సిబ్బంది ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం కల్పించి వేదాశ్వీరచనం అందించారు. అనంతరం కనకదుర్గమ్మ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. నాగచైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన తండేల్ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. సినిమా హిట్ టాక్ తెచ్చుకోవటంతో చిత్రయూనిట్ కనకదుర్గమ్మ దర్శనం చేసుకుంది.

# డిటెక్టివ్ తరహాలో రైతు ఇన్వెస్టిగేషన్..!

ఆ రైతుకు ఆ పాడి ఆవులే జీవానాధారం. తనకు, తన కుటుంబానికి అన్నం పెడుతున్నవి అవే. అలాంటి పాడి ఆవులు ఓ రోజు కనిపించకుండా పోయాయి. సాయంత్రం పశువుల షెడ్డులో కట్టేసి వెళ్లిన ఆవులు.. ఉదయం వచ్చి చూసేసరికి మాయమయ్యాయి. ఏం చేయాలో తోచలేదు. పోలీసులను ఆశ్రయించాడు. అక్కడా నిరాశ ఎదురైంది. దీంతో ఏమీ పాలుపోని స్థితిలో ఆ రైతు కీలక నిర్ణయం తీసుకున్నాడు. తన ఆవుల కోసం తానే పోలీసుగా మారి, డిటెక్టివ్ రేంజులో పరిశోధించాడు. చివరకు ఏమైంది.. అతని ఆవులు అతనికి దక్కాయా.. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం ఇండ్లవెంకటాంపల్లిలో జరిగిన రియల్ స్టోరీ ఇప్పుడు చూద్దాం

ఉదయం నుంచి పొలం పనులు, పశువుల మేత వంటి పనులన్నీ పూర్తిచేసుకుని వచ్చి సాయంత్రం చీకటి పడుతున్న సమయంలో అలా మంచం మీద నడుం వాల్చాడు ఫణీంద్రరెడ్డి. ఎదురుగా పశువుల కొట్టం కనిపిస్తోంది. కొట్టంలో పాలు పితుకుతున్న ఇల్లాలు. రెండు పాడి ఆవులు కనిపించాయి.. కాస్త ధైర్యం కలిగింది. మనసు కుదుటపడింది. వాన దేవుణ్ని నమ్ముకుని చేన్లో పంట పెడితే.. ఆకాశం నుంచి రాలే వాన చినుకుల కంటే.. రైతన్న కంట్లో నుంచి రాలే కన్నీటి చుక్కలే ఎక్కువగా ఉండే ప్రాంతమది. కానరాని వానలు.. నెర్రెలిడిచిన నేలలు.. బీడువారిన భూములు.. మోడువారిన జీవితాలు.. ఇదీ ఆ ప్రాంత పరిస్థితి. దీంతో వ్యవసాయంతో పాటుగా అనుబంధంగా ఇలా పాడిపశువులు పెంచుకుంటూ ఉంటారు. వాన దేవుడి దయ లేకపోయినా.. పాడి పశువుల ద్వారా అయినా నాలుగు రూకలు సంపాదించుకుని, మూడు పూటలా తిండి తినొచ్చనే ఆలోచన వారిది.

ఫణీంద్రరెడ్డి కూడా అలాగే రెండు పాడి ఆవులు మేపుతున్నాడు. ఆ ఆవు పాలు అమ్మగా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దీంతో తనకు, తన కుటుంబానికి బువ్వ పెట్టే ఆ గోమాతలంటే ఫణీంద్రకు ఎంతో ఇష్టం. వాటిని చూస్తే.. తన కుటుంబ పోషణకు వచ్చిన భయమేమీ లేదనే ఓ భరోసా. ఆ రోజు కూడా ఆ పాడి ఆవులను చూడగానే ఫణీంద్రకు అదే ధైర్యం వచ్చింది. పొలంలోని షెడ్డులో ఆవులకు మేతవేసి ఫణీంద్ర రెడ్డి ఇంటికి చేరుకున్నారు. యధావిధిగా మరుసటి రోజు ఉదయాన్నే పాలు పితుకుదామని పొలంలో ఉన్న షెడ్డు వద్దకు వెళ్లాడు. అక్కడకు వెళ్లి చూసిన ఫణీంద్రకు గుండెల్లో రాయిపడినంత పనైంది. షెడ్డులో కట్టేసిన రెండు ఆవులు, దూడ కనిపించలేదు. దీంతో ఫణీంద్ర కంగారుపడిపోయాడు. ఏం చేయాలో తోచలేదు.

వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు పరుగు తీశాడు. తన ఆవులు, దూడ కనిపించలేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే రైతు ఫిర్యాదుపై పోలీసులు సరిగా స్పందించలేదు. ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండానే.. ఆవులు ఎవరు చోరీ చేశారో గుర్తించాలంటూ ఫణీంద్ర రెడ్డికి సలహా ఇచ్చారు. దీంతో రైతు ఫణీంద్రకు ఏమీ తోచలేదు. ఓ వైపు పోలీసులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తన కుటుంబానికి జీవానాధారమైన పాడి ఆవులు కనిపించడం లేదు. కొద్ది సేపు ఏం చేయాలో తోచలేదు. చివరకు పోలీసులు చెప్పిన ప్రకారం తన ఆవులను తానే వెతుక్కోవాలని నిర్ణయానికి వచ్చాడు. కనిపించకుండా పోయిన తన ఆవుల ఆచూకీ కనిపెట్టడం కోసం ఆ రైతే.. ఓ డిటెక్టివ్‌గా, పోలీస్‌గా మారిపోయాడు.

తన పశువుల షెడ్డు చుట్టుపక్కల ఏవైనా సీసీ కెమెరాలు ఉన్నాయా అని తొలుత పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పరిశీలిస్తే.. తన ఆవులను ఓ వాహనంలో తీసుకెళ్తున్నట్లు ఫణీంద్ర రెడ్డి గుర్తించారు.

సినిమాల్లో మాదిరిగా సీసీ కెమెరా ఫుటేజీలో కనిపించిన వాహనం ఆచూకీ తెలుసుకున్నారు. ఆ వాహనం డ్రైవర్‌ను కలుసుకుని ఆవుల గురించి విచారించారు. వాహనం డ్రైవర్ చెప్పిన వివరాల ప్రకారం స్థానికంగా పశువుల వ్యాపారం చేసే వ్యక్తి తన ఆవులను చిత్తూరు జిల్లా పుంగనూరుకు తరలించినట్లు తెలుసుకున్నారు. అనంతరం ఆ డ్రైవర్‌ను వెంటబెట్టుకుని పుంగనూరు చేరుకున్నాడు ఫణీంద్రరెడ్డి.

అక్కడ ఓ వ్యాపారికి తన ఆవులను లక్షా 50 వేల రూపాయలకు విక్రయించినట్లు తెలుసుకున్నారు. ఆ వ్యాపారిని కలుసుకుని.. జరిగిన తతంగమంతా వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామని భయపెట్టడంతో ఆ వ్యాపారి.. రెండు ఆవులను తిరిగి ఫణీంద్రరెడ్డికి అప్పగించారు.దీంతో ఐదు రోజుల తర్వాత చోరీకి గురైన ఆవులతో ఫణీంద్రరెడ్డి శనివారం తన ఊరికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఫణీంద్రరెడ్డిని స్థానికులు అభినందిస్తున్నారు. పోలీసుల కూడా ఆవులను చోరీ చేసిన నిందితుడిని అరెస్ట్ చేస్తామని ప్రకటించారు. అలా కనిపించకుండా పోయిన తన ఆవుల కోసం ఓ రైతన్న.. పోలీసుగా మారి డిటెక్టివ్ రేంజులో శోధించి.. వాటిని తిరిగి ఇంటికి తెచ్చుకున్నారు. అయితే ఆవులను కొని మోసపోయిన వ్యాపారికి.. పోలీసులు న్యాయం చేస్తారాఅనేది చూడాలి మరి.

# కిరణ్ రాయల్ వ్యవహారం .. పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం

జనసేన పార్టీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ వ్యవహారం గత రెండు రోజులుగా మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. కిరణ్ రాయల్ మీద ఓ మహిళ ఆరోపణలు చేయడం, ఆత్మహత్యాయత్నం సంచలనం రేపాయి. ఆ తర్వాత కిరణ్ రాయల్ ఆడియో, వీడియోలు వైరల్ కావటంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే జనసేన అధినేత పవన్ కళ్యా కిరణ్ రాయల్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి పరిశీలన చేయాలని పార్టీ కమిటీని ఆదేశించారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కిరణ్ రాయల్‌ను ఆదేశించారు.

జనసేన తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్‌పై ఓ మహిళ ఆరోపణలు, వీడియోలు సంచలన రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొన్నిరోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయి పరిశీలన జరపాల్సిందిగా పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అలాగే పార్టీ ఆదేశాలు వచ్చే వరకూ జనసేన పార్టీ కార్యక్రమాలకు కిరణ్ రాయల్‌ను దూరంగా ఉంచాలని నిర్ణయించారు.



ఈ మేరకు జనసేన పార్టీ నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులకు జనసేన కీలక విజ్ఞప్తి చేసింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి పెట్టాలని.. సమాజానికి ఉపయోగం లేని వ్యక్తిగతమైన విషయాలను పక్కనబెట్టాలని జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నేతలకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన తిరుపతి ఇంఛార్జిగా ఉన్న కిరణ్ రాయల్ తన వద్ద కోటి రూపాయలకు పైగా అప్పు తీసుకుని మోసం చేశారంటూ ఓ మహిళ ఇటీవల సెల్ఫీ వీడియో విడుదల చేశారు. కోటి రూపాయలకు పైగా నగదు, 25 సవర్ల బంగారం తీసుకున్నారని.. తిరిగి అడిగితే బెదిరిస్తున్నారని.. తనకు చావే దిక్కంటూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియో వైరల్ కాగా.. మరుసటి రోజే కిరణ్ రాయల్‌కు సంబంధించిన ఓ ఆడియో, వీడియో కూడా వైరల్ అయ్యాయి. దీంతో కిరణ్ రాయల్ వ్యవహారం ఏపీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే సమయంలో ఆదివారం కిరణ్ రాయల్ ఇంటిని మహిళా సంఘాలు ముట్టడించాయి. మహిళను మోసం చేసిన కిరణ్ రాయల్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశాయి.

మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలపై కిరణ్ రాయల్ స్పందించారు. ఎప్పుడో పదేళ్ల క్రితం జరిగి, అప్పుడే సెటిల్ అయిన అంశాన్ని ఇప్పుడు తెర మీదకు తీసుకొస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక వైసీపీ హస్తం ఉందని ఆరోపించారు. అప్పటి అంశాన్ని ఇప్పుడు తెరపైకి తెచ్చి తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయమై అడిషనల్ ఎస్పీని కలిసి కిరణ్ రాయల్ ఫిర్యాదు చేశారు. దీనిపై త్వరలోనే కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నామని కిరణ్ రాయల్ వెల్లడించారు. ఇక తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని వివరించారు. ఆరోపణల నేపథ్యంలోనే కిరణ్ రాయల్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలంటూ జనసేన ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న నాగచైతన్య, తండేల్ మూవీ టీమ్

హీరో అక్కినేని నాగచైతన్య బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. నాగచైతన్యతో పాటుగా తండేల్ చిత్ర యూనిట్ దుర్గమ్మను దర్శించుకుంది. ఈ సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదాశ్వీరచనం అందించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అక్కినేని నాగచైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన తండేల్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.

సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. దీంతో తండేల్ విజయయాత్రలో భాగంగా విజయవాడలో తండేల్ చిత్ర బృందం పర్యటిస్తోంది. ఈ క్రమంలోనే గాంధీనగర్‌లోని శైలజ థియేటర్లో సినీ హీరో అక్కినేని నాగచైతన్య, దర్శకుడు చందూ మొండేటి , నిర్మాత బన్ని వాసు పాల్గొని ప్రేక్షకులతో మాట్లాడారు.





## అన్నదాత సుఖీభవ పథకాలు రావాలంటే ఈ నంబర్ తప్పనిసరి.!

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు ముఖ్య గమనిక, రైతులకు కేంద్రం ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట నిర్దిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. 14 అంకెలు ఉండే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు చాలా అవసరం. ఈ నేపథ్యంలో ఏపీలోని పలు జిల్లాలలో ఇప్పటికే రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాలలో విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రైతులు తమ వివరాలు నమోదు చేయించుకుని.. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని అధికారులు కోరుతున్నారు.

ఏపీలోని రైతులకు ముఖ్య గమనిక. ప్రభుత్వం రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తోంది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ మొదలైంది. రైతన్నల కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, సేవలు అమలు చేస్తున్నాయి. అయితే ఈ పథకాలు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకు చేరడం లేదు. నకిలీ రైతులు, బినామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తోంది. అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారు. ఏపీలోని కొన్ని జిల్లాలలో ఇప్పటికే అన్నదాత వివరాల నమోదు ప్రక్రియ మొదలైంది.

**ఈ పథకాలు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకు చేరడం లేదు. నకిలీ రైతులు, బినామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తోంది. అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారు. ఏపీలో రైతు సేవా కేంద్రాలు ద్వారా రైతులకు ఈ విశిష్ట సంఖ్య జారీ చేస్తున్నారు. రైతులు తమ అధార్ కార్డు, ఆధార్ కార్డులు లింక్ అయిన ఫోన్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం తీసుకుని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించాలి.**

ఏపీలో రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ద్వారా రైతులకు ఈ విశిష్ట సంఖ్య జారీ చేస్తున్నారు. ఇందుకోసం భూమి ఉన్న ప్రతి రైతూ అర్హుడే. రైతులు తమ అధార్ కార్డు, ఆధార్ కార్డులు లింక్ అయిన ఫోన్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం తీసుకుని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించాలి. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. నిర్దేశిత పోర్టల్‌లో రైతుభూమి వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు నమోదు చేస్తారు. ఈ నమోదు పూర్తికాగానే రైతుల మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తై రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. మరోవైపు రైతులకు జారీ చేసే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు సహా వ్యవసాయ సేవలు పొందడానికి ఈ గుర్తింపు సంఖ్య ఉపయో గపడుతుందని వివరిస్తున్నారు. ఈ విశిష్ట సంఖ్య ద్వారా అర్హులైన రైతుల గుర్తింపు జరుగుతుందని.. అలాగే ఆ రైతులకు పీఎం కిసాన్ యోజన, అన్న దాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటివి అందాలంటే ఈ విశిష్ట సంఖ్య అవసరమని చెప్తు న్నారు. అలాగే తెగుళ్లు, సాగునీటి సమస్యలపైనా అధికారుల నుంచి సలహాలు పొందవచ్చని సూచిస్తున్నారు.


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# వచ్చేవారం 8 కొత్త ఐపీఓలు.. 6 లిస్టింగ్ లు




బిజినెస్
స్టాక్ మార్కెట్లో వచ్చేవారం 8 ఐపీఓలు సందడి చేయనున్నాయి. వీటిలో రెండు మెయిన్ బోర్డ్ ఐపీఓలు కాగా, 6 ఎస్ఎంఈ ఐపీఓలు. వీటితో పాటు 6 లిస్టింగ్ లు కూడా ఉన్నాయి. మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ లో అయితే అజాక్స్ ఇంజినీరింగ్, హెక్సావేర్ టెక్నాలజీస్ సబ్ స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానున్నాయి. ఈ ఐపీఓలకు సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం.

**అజాక్స్ ఇంజినీరింగ్ ఐపీఓ**
ఈ ఐపీఓ ఫిబ్రవరి 10న సబ్ స్క్రిప్షన్ ప్రారంభిస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణి రూ. 599-629 గా ఉంది. ఇది పూర్తిగా 2.01 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్. కొత్త షేర్ల జారీ లేదు. కాబట్టి ఐపీఓ ద్వారా వచ్చే ఆదాయం మొత్తం షేర్ హోల్డర్లకే వెళ్తుంది. ఐపీఓకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, సిటి గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, జేఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్ మేనేజ్మెంట్, ఎస్బీఐ క్యాపిటల్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి. ఫిబ్రవరి 12న సబ్ స్క్రిప్షన్ గడువు ముగుస్తుంది. ఒక్క లాట్ లో 23 షేర్లు ఉంటాయి. రిటైల్ ఇన్వెస్టర్లు అయితే కనీసం ఒక్క లాట్ కోసం రూ. 14,467 తో సబ్ స్క్రిప్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. షేర్ల కేటాయింపు ప్రక్రియ ఫిబ్రవరి 13న, స్టాక్ మార్కెట్ లిస్టింగ్ ఫిబ్రవరి 17న ఉంటుంది.

**హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీఓ**
ఈ కంపెనీ ఐపీఓ ద్వారా రూ. 8,750 కోట్లు సేకరించనుంది. ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ రూ. 674-708 గా ఉంది. ఇది కూడా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్. ఐపీఓ తర్వాత ప్రమోటర్ల వాటా 95 శాతం నుంచి 74.1 శాతానికి తగ్గుతుంది. 2020 సెప్టెంబర్ లో డీలిస్ట్ అయి, ఐదేళ్ల విరామం తర్వాత ఈ కంపెనీ మళ్లీ స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది. డీలిస్ట్ అయినప్పుడు షేరు ధర రూ. 475 గా ఉంది. ఈ ఐపీఓ గడువు ఫిబ్రవరి 14న ముగుస్తుంది. ఒక్క లాట్ లో 21 షేర్లుంటాయి. రిటైల్ ఇన్వెస్టర్లు అయితే ఒక్క లాట్ కోసం కనీసం రూ. 14,868 తో బిడ్డింగ్ లో పాల్గొనాల్సి ఉంటుంది. షేర్ల కేటాయింపు ప్రక్రియ ఫిబ్రవరి 17న పూర్తవుతుంది. స్టాక్ మార్కెట్లో ఫిబ్రవరి 19న లిస్ట్ అవుతుంది.

**ఎస్ఎంఈ ఐపీఓలు**
వచ్చేవారం ఐపీఓకు రానున్న ఎస్ఎంఈల జాబితాలో చందన్ హెల్త్ కేర్, పీఎస్ రాజ్ స్టీల్స్, వోలర్ కార్, మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ, ఎల్ కే మెహ్తా పాలిమర్స్, షన్ముగ హాస్పిటల్ ఉన్నాయి. వీటిలో చందన్ హెల్త్ కేర్ అత్యధికంగా 107 కోట్లు సమీకరించనుంది. ఆ తర్వాత మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ రూ. 54 కోట్లు సేకరించనుంది.

# వచ్చేవారం లోక్ సభలో నూతన ఆదాయం పన్ను బిల్లు

న్యూఢిల్లీ వచ్చేవారం లోక్సభలో నూతన ఆదాయం పన్ను బిల్లు-2025ను ప్రవేశ పెడుతామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆరు దశాబ్దాల నాటి పాత ఆదాయం పన్ను చట్టం స్థానంలో కొత్త బిల్లు ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు నూతన ఆదాయం పన్ను చట్టం వెళు తుందన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లుకు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. 'నిన్న (శుక్రవారం) నూతన ఆదాయం పన్ను బిల్లు ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నేను వచ్చేవారం లోక్సభలో బిల్లు ప్రవేశ పెడతానని ఆశాభావంతో ఉన్నా. తదుపరి పార్లమెంటరీ స్థాయీ సంఘం పరిశీలనకు వెళుతుంది' అని చెప్పారు.

శనివారం ఆర్బీఐలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో సమావేశమైన తర్వాత నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసులు చేసిన తర్వాత తిరిగి మళ్లీ బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదిస్తుందన్నారు. తిరిగి మళ్లీ పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశ పెడతామన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లు ఆమోదానికి మూడు కీలక దశలు ఉన్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2024 జూలైలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ను పార్లమెంట్కు సమర్పించినప్పుడే పాత ఆదాయం పన్ను చట్టాన్ని సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడంతోపాటు పన్ను చెల్లింపులో ఖచ్చితత్వం కోసం కొత్త ఆదాయం చట్టం సులభంగా అర్థం చేసుకోవడానికి సంక్షిప్తంగా, స్పష్టంగా రూపొందించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) అంతర్గతంగా కమిటీలు వేసిందన్నారు. వేర్వేరు అంశాలను పరిశీలించడానికి 22 ప్రత్యేక సబ్ కమిటీలు పని చేశాయని తెలిపారు. కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణకు గత రెండేండ్లుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ నెల ఒకటో తేదీన బడ్జెట్ సమర్పణ సందర్భంగా చెప్పారు.

**రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు నూతన ఆదాయం పన్ను చట్టం వెళుతుందన్నారు. నూతన ఆదాయం పన్ను బిల్లుకు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.**

# మళ్లీ పెరిగిన ఫారెక్స్ నిల్వలు
## వెల్లడించిన ఆర్బీఐ గణాంకాలు

ముంబై .. విదేశీ మారక నిల్వలు 1.05 బిలియన్ డాలర్లు పెరిగి 630.61 బిలియన్ డాలర్లకు చేరినట్లుగా ఆర్బీఐ గణాంకాలు తెలిపాయి. జనవరి 31తో ముగిసిన వారంలో ఫారెక్స్ నిల్వలు పెరిగినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. అంతకుముందు వారంలో విదేశీ మారక నిల్వలు 5.57 బిలియన్ డాలర్లు పెరిగి 629.56 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు వరుసగా రెండోవారం కూడా పెరిగాయి. వాస్తవానికి గత కొద్దిరోజుల కిందట వరుసగా ఫారెక్స్ నిల్వలు భారీగా పడిపోయాయి. రీవాల్యుయేషన్తో పాటు రూపాయి మారకంలో హెచ్చుతగ్గులను తగ్గించేందుకు ఆర్ బీఐ జోక్యవడమే ఈ పతనానికి కారణంగా విశ్లేషకులు భావించారు. గతేడాది సెప్టెంబర్ చివరినాటికి విదేశీ మారక నిల్వలు అత్యధికంగా 704.88 బిలియన్ డాలర్లకు పెరిగాయి. శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. జనవరి 31తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 207 మిలియన్ డాలర్లు తగ్గి 537.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డాలర్ రూపంలో పేర్కొన్న విదేశీ కరెన్సీ ఆస్తులు యూరో, పౌండ్, యెన్ వంటి యూఎసేయేతర కరెన్సీల్లో హెచ్చుతగ్గులు దీనికి కారణం. సమీక్షస్తున్న వారంలో బంగారం నిల్వల విలువ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 70.89 బిలియన్ డాలర్లకు చేరుకుంది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 29 మిలియన్లు పెరిగి 17.89 బిలియన్లకు చేరింది.



# చైనాలో బంగారు గని



ప్రావిన్స్ .. చైనాలోని హునాన్ ప్రావిన్స్లో ఉన్న పింగ్జియాంగ్ కౌంటీలో దాదాపు 78 బిలియన్ యూరోలు విలువైన ఒక ముఖ్యమైన బంగారు గనిని గుర్తించారు. ఈ గనిలో సుమారు 1,000 టన్నుల బంగారం ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే చైనా బంగారు పరిశ్రమతో ప్రపంచ మైనింగ్ రంగం ఓ మైలు రాయిగా మారుతుంది. చైనాలోని వాంగులో బయటపడిన ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో వాంగు బంగారు క్షేత్రంలో 40 కి పైగా గోల్డ్ వెయిన్స్ను గుర్తించింది. ఇవి భూ ఉపరితలం కింద దాదాపు 2,000 మీటర్ల లోతులో ఉన్నాయి. ఈ వెయిన్స్లో ఈ లోతులో దాదాపు 300 మెట్రిక్ టన్నుల బంగారం ఉంటుందని అంచనా. అయితే, 3,000 మీటర్లకు చేరుకునే వరకు తవ్వకాలు జరపడం వల్ల అదనపు ఆశాజనకమైన నిల్వలు బయటపడ్డాయి. అందువల్ల మొత్తం నిల్వలు 1,000 మెట్రిక్ టన్నులను మించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ స్థాయి నిల్వ భౌగోళిక అన్వేషణలో అసాధారణ సంఘటన అని నిపుణులు పేర్కొన్నారు. కొన్ని నమూనాల్లో మెట్రిక్ టన్ను ధాతువుకు 138 గ్రాముల వరకు బంగారం ఉంటుంది.

# కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి,
ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు.
తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది.
కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు.
అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు



బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

# అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది?

**1ఢిల్లీ ఫలితాల తీరుపై జమ్మూకశ్మీర్ సిఎం ఓమర్ అబ్దుల్లా 1ఆప్, కాంగ్రెస్ల తీరుపై అసహనం**

శ్రీనగర్ దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్లకు చురకలు అంటించారు. ఢిల్లీలో బలం ఉన్న ఆప్కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. ఢిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఆప్పై పలు ఆరోపణలు చేశారు. లోక్సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న ఢిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.



# ఏపీ ప్రభుత్వం మరోనిర్ణయం
## మహానాడు రోడ్డు పేరును యథాయధంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతిమహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాల ంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆప్ ఓటమి స్వయంకృతాపరాధం
# కేజ్రీవాల్అ వినీతే కొంపముంచిందన్న హజారే



ముంబయి, ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హారే ఓడిపోయా రని ధ్వజమెత్తారు. కేజ్రీవాల్పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్తో కేజ్రీవాల్ అప్రతిష్ఠపాల య్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండ గా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటి నుంచో ఎన్నికల విషయంపై కేజ్రీవాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు.

## మా అమ్మను గృహనిర్బంధం చేశారు
# మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ




శ్రీనగర్ తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బం ధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడాని కి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్ను కాల్చి చంపిన సోపోర్ను సందర్శించడా నికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్లో తెలిపారు.

# ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం



అమరావతి : ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శన మని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాల ను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు.

# ఒకే ప్రశ్న ట్రెండింగ్‌లో ఉందిగా..



సందీప్ కిషన్ మజాకా చిత్రం ఫిబ్రవరి చివరి వారంలో రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. మామూలుగా అయితే ఒక వారం ముందే రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 26న తీసుకు వచ్చేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా సందీప్ కిషన్ ట్విట్టర్‌లో చాటింగ్ సెషన్‌ను ప్రారంభించాడు. ఇందులో ఓ ప్రశ్నే ఎక్కువగా ట్రెండ్ అవుతోందంటూ సందీప్ కిషన్ అన్నాడు.

సందీప్ కిషన్ ప్రస్తుతం మజాకా సినిమాను ప్రమోట్ చేసుకునే పనిలో ఉన్నాడు. మామూలుగా అయితే ఈ చిత్రం ఫిబ్రవరి 21న రిలీజ్ కావాల్సింది. కానీ అనుకోని కారణాల వల్ల ఓ వారం రోజులకు వాయిదా వేశారు. అలా ఈ చిత్రం ఫిబ్రవరి 26న రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేశారు. ప్రస్తుతం మాజాకా నుంచి ఓ మెలోడీయస్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు రెడీగా ఉన్నారు. ఈ సాంగ్ ప్రమోషన్స్‌లో భాగంగా సందీప్ కిషన్ తన ఫాలోవర్లతో ముచ్చట్లు పెట్టేందుకు సిద్ధమయ్యాడు.

ట్విట్టర్‌లో మజాకాను ట్రెండ్ చేసే క్రమంలో ఈ చిట్ చాట్ సెషన్‌ను స్టార్ చేశాడు. ఇందులో ఒకే ప్రశ్న పదే పదే అడుగుతున్నారని, అదే ప్రశ్న ట్రెండింగ్‌లో ఉందని అన్నాడు. అయితే ఆ ప్రశ్న ఏంటి? అని చాలా మంది చర్చించుకుంటున్నారు. ఆ ప్రశ్నకు సమాధానం ఎందుకు చెప్పడం లేదని ఇంకొందరు మాట్లాడుకుంటున్నారు. ఇక ఇది కాంట్రవర్సీకి దారి తీసే ప్రశ్న అని తెలిసే సందీప్ కిషన్ సైలెంట్‌గా టాపిక్ డైవర్ట్ చేసి ఉంటాడనిపిస్తోంది.

మజాకా గురించి అడిగిన ప్రశ్నలకు, ఇతర హీరోల గురించి అడిగిన వాటికి సమాధానం చెబుతూ వెళ్తున్నాడు. కానీ ఆ ఒక్క ట్రెండింగ్ ప్రశ్నకు మాత్రం సందీప్ కిషన్ ఆన్సర్ ఇవ్వడం లేదు. దీంతో కొంత మంది కావాలనే సందీప్ కిషన్‌ను ట్యాగ్ చేస్తూ ఆ ప్రశ్నకు ఆన్సర్ చెప్పు అన్నా అంటూ ట్వీట్లు పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో శివ చెర్రీ అనే వ్యక్తిని నెటిజన్లు దారుణంగా ట్రోలింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇతగాడిని సందీప్ కిషన్ గతంలో కొట్టాడట. ఆ విషయాన్ని బయటకు తీసి అతడ్ని ట్రోల్ చేస్తూ ఉంటారు. ఇక ఇదే విషయాన్ని ఇప్పుడు సందీప్ కిషన్‌ను కూడా అడిగి ఉంటారు. అతడ్ని ఎందుకు కొట్టావ్ అన్నా.. ఏం జరిగింది అన్నా అని అడుగుతుంటే సందీప్ కిషన్ ఇలా రియాక్ట్ అయి ఉంటాడు.

ఎందుకు కొట్టావ్? అన్నా.. అసలు మ్యాటర్ ఏంటి? అంటూ ఇలా చాలా మంది అల్లు అర్జున్ ఫ్యాన్స్ అయితే కామెంట్లు పెడుతున్నారు. అసలు ఈ వివాదం ఏంటి? నిజంగానే గొడవ జరిగిందా? అని సోషల్ మీడియాలో చర్చలు అయితే జరుగుతున్నాయి. సందీప్ కిషన్ ప్రస్తుతం మజాకా మూవీని ప్రమోట్ చేసుకుంటున్నాడు. ఆ తరువాత విజయ్ తనయుడు జాసన్ విజయ్ దర్శకత్వంలో రావాల్సిన మూవీని కంప్లీట్ చేస్తాడనిపిస్తోంది.

# సునీల్ చెప్పిన స్పెయిన్-పాకిస్థానీ స్టోరీ బాగుందే



సునీల్ తాజాగా పుష్ప 2 థాంక్స్ మీట్‌లో చెప్పిన కథ అందరినీ ఆకట్టుకుంటోంది. గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్ కోసం స్పెయిన్ వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. అక్కడ రాత్రి అయితే తినడానికి ఏమీ దొరకవట. ఇక రాత్రి పూట అలా ఫుడ్ కోసం వెళ్తుంటే.. కబాబ్ పాయింట్ కనిపించిందట. కబాబ్ అంటే ఇండియన్ వాళ్లదే అయి ఉంటుందని వెళ్లాడట. అది పాకిస్థాన్ వాళ్లది. అక్కడి వాళ్లు తనను చూసి పుష్ప ఇంటర్వెల్ సీన్ ప్లే చేశారట. ఇది నువ్వే కదా అని అడిగి గుర్తు పట్టారట.

పుష్ప 2 థాంక్స్ మీట్‌లో సునీల్ ఓ స్టోరీని చెప్పాడు. అధిక్ రవిచంద్రన్, అజిత్ కాంబోలో గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ వస్తోంది. ఈ చిత్రంలో సునీల్ కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ కోసం స్పెయిన్‌కు వెళ్లారట. అక్కడ మామూలుగానే రాత్రి 10 అయితే అంతా క్లోజ్ అవుతుందట. తినడానికి కూడా ఏం దొరకదంట. ఇక పెట్రోల్ బంక్ దగ్గరకు వెళ్లినప్పుడు అక్కడి స్టోర్‌లో ఏది దొరికితే అది తీసుకుందామని అనుకున్నాడట. కానీ అప్పటికే టైం అయిపోవడంతో క్లోజ్డ్ అని చెప్పిందట. అలా డైరెక్షన్ టీంతో పాటుగా వెళ్లి చుట్టూ పక్కల ఏమైనా దొరుకుతుందేమో అని చూశారట. దగ్గర్లో ఓ కబాబ్ పాయింట్ కనిపించిందట. కబాబ్ అంటే ఇండియన్ అయి ఉంటారని అనుకున్నాడట. కానీ అది పాకిస్థాన్ వాళ్లదట. తాను వెళ్లి కారు దిగగానే.. అందులోంచి ఓ వ్యక్తి లోపలకు వెళ్లి ఫోన్ తీసి పుష్ప ఇంటర్వెల్ సీన్ పెట్టాడట. అందులో ఉంది నువ్వే కదా? అని తనని అడిగాడట. వెంటనే అక్కడ లభించే వెరైటీస్ అన్నీ వండి అందరికీ పెట్టాడట.

ఇక అందరూ ఫుడ్ తింటుంటే.. తాను మాత్రం పాకిస్తాన్‌లో ఉన్న తన ఫ్యామిలీ మెంబర్లకు వీడియో కాల్ చేసి చూపించాడట. వాళ్లంతా తనను గుర్తు పట్టి మాట్లాడుతూ ఉన్నారట. కానీ వారి భాషేమో తనకు అర్థం కావడం లేదు.. క్యా జీ.. హా జీ.. ఫిర్ మిలేంగే అని మాట్లాడుతున్నాడట. అలా పుష్ప క్రేజ్ పాకిస్థాన్, స్పెయిన్ వరకు వెళ్లిందని సునీల్ చాలా గొప్పగా చెప్పాడు. అల వైకుంఠపురములో తరువాత బన్నీతో సుకుమార్ చేసిన పుష్ప లాంటి పెద్ద చిత్రంలో ఓ కమెడియన్‌కు ఇంత మంచి విలన్ వేషం ఇచ్చిన సుకుమార్‌కు థాంక్స్ అని సునీల్ చెప్పుకొచ్చాడు. ఓ వ్యక్తి బతికి ఉండగానే పునర్జన్మ ఇవ్వడం చాలా గ్రేట్ అని, అది సుకుమార్ వల్లే సాధ్యమైందని, తనకు మంగళం శీను లాంటి నెగెటివ్ రోల్ ఇచ్చినందుకు థాంక్స్ అంటూ సునీల్ చెప్పుకొచ్చాడు.



# బాక్సాఫీస్ వద్ద మామా అల్లుళ్ల జోరు..

టాలీవుడ్‌లో సీనియర్ హీరో వెంకటేష్, యంగ్ హీరో నాగచైతన్యల టైం స్టార్ట్ అయినట్లు కనిపిస్తోంది. గత కొంతకాలంగా సాలిడ్ హిట్టు కోసం గట్టిగా ట్రై చేస్తున్న వీరిద్దరూ.. ఒకేసారి విజయాల బాట పట్టారు. ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఓటీటీలో ఎంట్రీ ఇచ్చిన మామా అల్లుళ్ళు.. ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర డామినేషన్ చూపిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' 'తండేల్' సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నారు.

కొత్త ఏడాదిలో అక్కినేని, దగ్గుబాటి హీరోల సందడి మొదలైంది. బాక్సాఫీస్ దగ్గర మామా అల్లుళ్ల జోరు కనిపిస్తోంది. చాలా కాలంగా సరైన బ్లాక్ బస్టర్ కోసం కష్టపడుతున్న విక్టరీ వెంకటేష్, యువ సామ్రాట్ నాగచైతన్య.. నెల రోజుల గ్యాప్ లో ఒకరి తర్వాత మరొకరు సక్సెస్ ట్రాక్ ఎక్కారు. ముందుగా మామ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సంక్రాంతి పండక్కి హిట్టు కొడితే.. ఆ తర్వాత అల్లుడు ప్రేమికుల రోజుకు వారం రోజుల ముందే 'తండేల్' చిత్రంతో హిట్టు కొట్టారు. ఇద్దరూ తమ కెరీర్ లోనే అతి పెద్ద విజయాలను నమోదు చేసారు.

వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ క్రైమ్ కామెడీ ఫిలిం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు బ్యానర్ లో రూపొందిన ఈ సినిమా పొంగల్ కానుకగా జనవరి 14న రిలీజ్ అయింది. లాస్ట్ ఇయర్ 'సైంధవ్'తో డిజాస్టర్ అందుకున్న వెంకీమామ.. ఈసారి ఫెస్టివల్ సీజన్ లో వసూళ్ల వర్షం కురిపించారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో మూడు వందల కోట్ల క్లబ్ లో చేరిన ఫస్ట్ టాలీవుడ్ సీనియర్ హీరోగా వెంకీమామ నిలిచారు. మరోవైపు వెంకీ మేనల్లుడు, అక్కినేని వారసుడు నాగచైతన్య కూడా తాజాగా 'తండేల్' సినిమాతో సక్సెస్ సాధించారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ ప్రజెంట్స్ లో బన్నీ వాసు నిర్మించారు. ఫిబ్రవరి 7న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. రెండు రోజుల్లోనే నలభై కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించింది. ఇది చైతూ కెరీర్ లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన చిత్రంగా.. ఫస్ట్ 100 కోట్ల క్లబ్ సినిమాగా నిలిచే అవకాశం ఉంది.

నిజానికి చైతన్య హిట్టు కొట్టి మూడేళ్లు గడిపోయింది. 'బంగార్రాజు' తర్వాత వచ్చిన 'థ్యాంక్యూ' 'కస్టడీ' సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. హిందీలో చేసిన 'లాల్ సింగ్ చద్దా' చిత్రం కూడా నిరాశ పరిచింది. ఈసారి ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని రెండున్నరేళ్ల పాటు కష్టపడిన నాగచైతన్య.. 'తండేల్' మూవీతో అనుకున్నది సాధించారు. అన్నట్టు వెంకటేష్, చైతూ ఇప్పటికే 'రానా నాయుడు' 'దూత' వెబ్ సిరీస్ లతో ఓటీటీలో అదరగొట్టారు. ఇప్పుడు థియేటర్లలోనూ తమ సత్తా చాటారు. ఇలా మామా అల్లుళ్ళకు వరుసగా విజయాలు దక్కడంతో ఇరు వర్గాల అభిమానులు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సూపర్ హిట్లు కొట్టాలని కోరుకుంటున్నారు. మరికొందరు అక్కినేని దగ్గుబాటి ఫ్యాన్స్ మాత్రం ఎప్పటిలాగే ఫ్యాన్ వార్స్ చేసుకుంటున్నారు.

# మళ్లీ రీ రిలీజ్‌ల గోల







ఫిబ్రవరి 14న కొత్త చిత్రాలతో పాటుగా పాత సినిమాలు కూడా రీ రిలీజ్ అవుతున్నాయి. కొత్త చిత్రాలే ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తున్నాయి. బ్రహ్మా ఆనందం, లైలా, ఛావా అంటూ ఇలా కొత్త బొమ్మలు సందడి చేయబోతోన్నాయి. ఈ క్రమంలో పాత సినిమాల్ని కూడా లైన్లోకి దించుతున్నారు. సూర్య సన్నాఫ్ కృష్ణన్, ఆరెంజ్ వంటి వాటిని మళ్లీ రీ రిలీజ్ చేస్తున్నారు. ఇక కృష్ణ అండ్ హిజ్ లీలకు అప్పుడు కరోనా వల్ల థియేట్రికల్ రిలీజ్ ఛాన్స్ దక్కలేదు. దీంతో ఇప్పుడు మళ్లీ థియేటర్లోకి వదలబోతోన్నారు.

ఫిబ్రవరి 14న కొత్త చిత్రాలు చాలానే క్యూలో ఉన్నాయి. విశ్వక్ సేన్ లైలా, బ్రహ్మానందం రాజా గౌతమ్ కాంబోలో తెరకెక్కిన బ్రహ్మా ఆనందం, విక్కీ కౌశల్ రష్మిక జంటగా తీసిన ఛావా చిత్రాలు రాబోతోన్నాయి. వాటితో పాటు ఇంకొన్ని చిన్న చిత్రాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. వీటికే థియేటర్లో చాలవేమో అని అనుకుంటూ ఉంటే.. మధ్యలో రీ రిలీజ్‌ల ట్రెండ్ ఎక్కువైంది. ఇప్పుడు మళ్లీ ఈ వాలెంటైన్స్ డేకి రీ రిలీజ్ చిత్రాల లిస్ట్ పెరిగిపోయింది. గత ఏడాది ఆరెంజ్, సూర్య సన్నాఫ్ కృష్ణన్ చిత్రాలను రీ రిలీజ్ చేస్తే ఫుల్లుగా సందడి చేశారు. ఆరెంజ్ సినిమాకు మంచి హైప్ వచ్చింది. ఎన్ని షోలు వస్తే అన్ని షోలు హౌస్ ఫుల్స్ అయ్యాయి. థియేటర్లన్నీ కూడా మ్యూజిక్ కాన్సర్టుల్లా మారిపోయాయి. అదే మాదిరిగా సూర్య సన్నాఫ్ కృష్ణన్ మూవీని కూడా తెలుగు ఆడియెన్స్ ఎక్కువగా సెలెబ్రేట్ చేశారు. ఈ సారి ఈ వాలెంటైన్స్ డేకి మళ్లీ ఈ రెండు చిత్రాలను రీ రిలీజ్ చేస్తున్నారు. కరోనా టైంలో థియేటర్లు లేకపోవడంతో ఓటీటీలోకి వచ్చింది సిద్దు జొన్నలగడ్డ కృష్ణ అండ్ హిజ్ లీల. ఇప్పుడు ఈ మూవీ టైటిల్‌ను మార్చేసి థియేటర్లోకి వదులుతు న్నారు. ఇది కూడా రీ రిలీజ్‌లో భాగమే. అసలే కొత్త చిత్రాలకు సరైన థియేటర్లు దొరుకుతాయా? లేదా? అని అంతా అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఇలా రీ రిలీజ్‌లు వచ్చి పడుతున్నాయి.

# థియేటర్‌లో రిలీజ్ చేయమని అడిగా





సిద్దు జొన్నలగడ్డ నటించిన కృష్ణ అండ్ హిజ్ లీల మూవీని ఇట్స్ కాంప్లికేటెడ్ అంటూ మళ్లీ రీ రిలీజ్ చేస్తున్నారు. కరోనా వల్ల అప్పుడు ఓటీటీలోకి వచ్చింది. ఇక ఇప్పుడు వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రాన్ని థియేటర్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సిద్దు జొన్నలగడ్డ, రానా అండ్ టీం మీడియాతో ముచ్చటించారు.

సిద్దు జొన్నలగడ్డ, రవికాంత్ పెరెపు కలిసి రాసుకున్న కథ, కథనాలతో కృష్ణ అండ్ హిజ్ లీల మూవీని తీశారు. ఈ మూవీని రానా నిర్మించాడు. అప్పుడు కరోనా వల్ల ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో రిలీజ్ చేశారు. ఆ టైటిల్ మీద కూడా అప్పట్లో చర్చలు జరిగాయి. దేవుడి పేరు పెట్టి ఇలాంటి సినిమాలు తీస్తారా? అని అన్నారు. ఇక ఇప్పుడు ఈ మూవీని థియేటర్లో రిలీజ్ చేసేందుకు రానా మళ్లీ నడుం బిగించాడు. సిద్దు జొన్నలగడ్డ అడిగాడని ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ చిత్రాన్ని ఇట్స్ కాంప్లికేటెడ్ అంటూ రీ రిలీజ్ చేస్తున్నారు.

ఈ రీ రిలీజ్ చేసేది డబ్బుల కోసం కాదని సిద్దు క్లారిటీ ఇచ్చాడు. మనం కష్టపడి ఓ పని చేస్తాం.. ఆ పనికి తగ్గ గుర్తింపు రానప్పుడు.. హర్ట్ అవుతాం.. అప్పుడు హర్ట్ అయ్యాను.. ఈ సినిమా థియేటర్లోకి రావాల్సింది కదా అనుకున్నాం.. ఈ మధ్యే నేను ఈ మూవీని రీ రిలీజ్ చేయమని రానాని అడిగాను.. ఆయన ఇలా సెట్ చేశాడు అని సిద్దు జొన్నలగడ్డ చెప్పుకొచ్చాడు. డైరెక్టర్ రవికి ఈ మూవీని రీ రిలీజ్ చేయమని పదే పదే ట్యాగ్ చేస్తూ పోస్టులు వచ్చేవని, అవి నాకు పంపిస్తూ ఉండేవాడు అని సిద్దు తెలిపాడు.

అవును కదా.. ఈ మూవీని రీ రిలీజ్ చేస్తే బాగుంటుంది కదా.. అసలు ఇప్పుడు ఈ మూవీ అందరికీ ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవుతుంది కదా అనిపించింది.. అందుకే రానాని రీ రిలీజ్ చేయమని అడిగాను అంటూ సిద్దు చెప్పుకొచ్చాడు. ఈ కథను రవి చెబుతున్నప్పుడు.. ఏంటి? నా కథ నాకే చెబుతున్నాడు.. నా లైఫ్‌లో జరిగింది వీళ్లకు ఎలా తెలుసు అని అనుకుంటూ కథ విన్నాను అంటూ రానా చెప్పుకొచ్చాడు. ఇలాంటి పరిస్థితి అందరికీ వస్తుంది.. ఒకే సారి ఇద్దరమ్మాయిలు నచ్చి ఉంటారు.. ప్రేమలో ఉంటాం.. కానీ ఇవన్నీ బయటకు చెప్పుకోలేదం.. అందుకే ఇలా సినిమాగా తీశామంటూ రానా తెలిపాడు.

# అర్థమిదేనా?



పుష్ప 2 సినిమా థాంక్స్ మీట్ శనివారం నాడు గ్రాండ్‌గా జరిగింది. ఈ మూవీ కోసం పని చేసిన ఆర్టిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు, టెక్నికల్ టీం ఇలా అందరూ వచ్చారు. ఇక ఈ మూవీ థాంక్స్ మీట్‌లో కేరళ డిస్ట్రిబ్యూటర్ ముకేష్ ఆర్ మెహతా కూడా మాట్లాడాడు. అసలే ఈ పుష్ప 2 మూవీ కన్నడ, తమిళ, మలయాళీ భాషల్లో నష్టాల్ని మిగిల్చిందని అంటున్నారు. ఏపీలోని కొన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ కాలేదని అంటుంటారు. ఒక్క నార్త్‌లోనే ఈ మూవీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అలా మొత్తంగా ఈ మూవీ అయితే రెండు వేల కోట్ల మార్క్ దాటేసింది.

ఇక థాంక్స్ మీట్‌లో కేరళ డిస్ట్రిబ్యూటర్ మాట్లాడుతూ.. అదిరిపోయే ఓపెనింగ్స్ వచ్చాయని, అక్కడి స్టార్ హీరోలకు కూడా అందని ఓపెనింగ్స్ వచ్చాయని తెలిపాడు. ఇది నాన్ మలయాళీ మూవీ అని, అక్కడి వారికి చాలా కొత్తగా ఉంటుందని, అందుకే కాస్త లేటుగా కనెక్ట్ అయిందన్నట్టుగా మాట్లాడాడు. ఈ మూవీని ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫాంలో ఎక్కువ మంది చూస్తున్నారని తెలిపాడు. ఇక త్వరలోనే ఈ మూవీని అక్కడ మళ్లీ త్రీడీ వర్షెన్‌లో రిలీజ్ చేస్తామని తెలిపాడు. అంటే పుష్ప 2కి అక్కడ లాభాలు రాలేదని ఇలా పరోక్షంగా చెప్పాడా? అందుకే మళ్లీ త్రీడీ వర్షెన్ టాపిక్ తీశాడా? అని అనుకుంటున్నారు. కేరళలో అసలే అల్లు అర్జున్‌కు మాస్ ఫాలోయింగ్ ఉంటుంది. మరి ఈ పుష్ప 2 అక్కడి జనాలకు అంతగా ఎక్కలేదా? అని మాట్లాడుకుంటున్నారు. మరి ఈ త్రీడీ వర్షెన్ మీద ఇంత వరకు మైత్రీ మూవీస్ అయితే క్లారిటీ ఇవ్వలేదు. పుష్ప 2 సక్సెస్ క్రెడిట్‌ను బన్నీ పూర్తిగా సుకుమార్‌కే ఇచ్చాడు. కానీ సుక్కు మాత్రం బన్నీ వల్లే పుష్ప మొదలైందని, అసలు తన వద్ద కథ కూడా లేని టైంలో తనను నమ్మాడని, అందుకే ఈ సక్సెస్ పూర్తిగా బన్నీకే చెందుతుందని సుకుమార్ చెప్పుకొచ్చాడు. ఇక చెర్రీ వల్లే ఈ మూవీ పార్టులుగా రెడీ అయిందని అన్నాడు సుకుమార్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,